ఆదివారం
ప్రజాశక్తి
మార్చి 2, 2003

జన్యుమార్పిడి పంటలతో జర భద్రం

హ్యాపీ బర్త్‌డే

(2-3-2003 నుండి 8-3-2003 వరకు)

జి. ప్రణయబిందు
8సం॥, 2. 3.1995
వాణిశ్రీ- సురేందర్
మాసాయిపేట-మెదక్

కె.పల్లవి
1స॥, 2.3.2002
పద్మ-భీమయ్య
షాబాద్-రంగారెడ్డి

ఎస్.సుప్రియ
7సం॥,2. 3. 1996
లలిత- సింహాచలం
పల్లంలేవిడి-విజయనగరం

పి.ప్రవల్లిక
4సం॥, 2. 3. 1999
ప్రమీల-సుందరరావు
బలిజేపల్లి-గుంటూరు

సుప్రియ
4సం॥, 2.3.1999
మంజుల- ఈశ్వరయ్య
శంకర్‌పల్లి-రంగారెడ్డి

డి.ప్రియాంక
8సం॥, 2.3.1995
పెంటమ్మ-నాగయ్య
శంకర్‌పల్లి-రంగాంరెడ్డి

బి.పావని
4సం॥, 3.3.1999
అంజమ్మ-జంగయ్య
ఆరుట్ల-రంగారెడ్డ

కె.హరిప్రియ
1సం॥, 3.3.2002
దుర్గ-యాదగిరి
పోచమ్మగడ్డ-హైదరాబాద్

వి.వంశీకృష్ణ
1సం॥, 3. 3. 2002
జయలలిత-నాగరాజ్
గాంధీనగర్-బళ్ళారి

జె.మేఘనమధుమిత
6సం॥, 6. 3. 1997
మేరీకుమారి-విజయప్రసాద్
సత్తెనపల్లి-గుంటూరు

తౌఫిక్
1సం॥, 6.3.2002
హసీనాబేగం-రసూల్‌అహ్మద్
అమరచింత-మహబూబ్‌నగర్

జె. అన్వేషమాధుర్
9సం॥, 8.3.1994
మేరీకుమారి-విజయప్రసాద్
సత్తెనపల్లి-గుంటూరు

ము ఆమోదించలేని వాటితో రాజీపడలేక దిగులు చెందుతారు. ఇతరుల మనోభావాలు, నమ్మకాల వంటి వాటిని మనం ససేమిరా మార్చలేం. ఇది తరచూ జరిగేది. వాటిని పట్టించుకోకుండా వదిలేయాలి. ఇతరులను ఆమోదించటం నేర్చుకోండి. ఒత్తిడి దానంతటదే తగ్గిపోవచ్చు.

మిమ్మల్ని మీరు వివేకవంతంగా ప్రశ్నించుకోండి : ఒక రోజులో, ఒక వారంలో, ఒక నెలలో, ఒత్తిడిపూరితమైన పరిస్థితి మీపై ఎంతవరకూ ప్రభావాన్ని చూపుతుందోనని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి నెగెటివ్ (వ్యతిరేక) ఆలోచనలను ఎంతవరకు తగ్గించుకోగలరో చూడండి. ఆ పరిస్థితి మీరు సృష్టించుకున్నదో లేక ఇతరుల వల్ల సృష్టించబడిందో ఆలోచించండి. అది మీరు సృష్టించుకున్న సమస్య అయిన పక్షాన, దాని పట్ల ప్రశాంతంగా, దృఢంగా వ్యవహరించండి. ఇతరులు సృష్టించినదయితే, మీరేం చేయలేరు కాబట్టి, దానిని గురించి పట్టించుకోకండి.

సువ్యవస్థితులు కండి : మీ దైనందిన కార్యకలాపాలకు ఒక వాస్తవికమైన కార్యాచరణ పట్టికను రూపొందించుకోండి. ఇందులో పనికి, నిద్రకు, బాంధవ్యాలకు, మనోరంజనకు సమయం కేటాయించుకునేలా చూసుకోండి. రోజూ చేయవలసిన వాటి పట్టికను చేసి వాడుకోండి. మీ గృహాన్ని, చుట్టూ పరిసరాలను శుభ్రంగా, ఆహ్లాదంగా చేసుకొని, ఆఫీసు పనులను వ్యవస్థితం చేసుకొని, మీ బాహ్య వాతావరణాన్ని మెరుగు పరచుకోండి. మీ సమయాన్ని, శక్తిని ఎంతగా వీలయితే అంత సమర్థవంతంగా వినియోగించుకోండి.

వ్యాయామం : శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఏదో ఒక రకమైన శారీరక క్రియాకలాపాలలో నిమగ్నులు కండి. శారీరక క్రియాకలాపాలు ఒత్తిడిని తగ్గించుటలో సదా తోడ్పడతాయి. ఒత్తిడి యొక్క ప్రభావాన్ని తగ్గించేందుకు తోడ్పడేందుకు, అది ఒక దిగులుగా మారకుండా నివారించేందుకు మీరు క్రమం తప్పకుండా సక్రమంగా చేసి ఒక వ్యాయామ కార్యక్రమాన్ని చేపట్టండి. ఎరోబిక్స్, నడక, యోగా, జాగింగ్, డాన్సింగ్, స్విమ్మింగ్ వంటివి ప్రయత్నించండి.

టైమ్ అర్జెన్సీని తగ్గించండి : మీరు కనుక అస్తమానం టైమును చూసుకుంటూ, సమయాన్ని సరిగ్గా వినియోగిస్తున్నానా, లేదా అంటూ చింత పడుతూ ఉండే వారైతే, ఇకనైనా పనులను కాస్త నిదానంగా చేయటం ప్రారంభించండి. పనులను నిర్వర్తించడానికి పుష్కలంగా సమయం కేటాయించుకోండి. మీ కార్యాచరణ క్రమాన్ని ఎంతో ముందుగానే ప్లాను చేసుకోండి.

మితిమించిన పోటీ మనస్తత్వాన్ని సరిదిద్దుకోండి : జీవితంలోని ప్రతి పరిస్థితిలోనూ మీరు గెలిచే తీరాలని, లేక ఓడిపోవాలని లేదు. ఏ సంఘటననైనా, దాని అవసరాలను బట్టి మీరు దానిని పరిష్కరించుకునే విధానాన్ని సవరించుకోండి.

ప్రశాంత సమయం : మీ వ్యక్తిగత సమయంతో మీ కుటుంబ, సాంఘిక, పని యొక్క అవసరాలను సంతులితం చేసుకోండి. సరదా కాలక్షేపాలకు సమయం కేటాయించండి. పని, చదువు ఎంత ముఖ్యమో ఇవీ అంత ముఖ్యమే. క్రీడలు, కళా విద్యలు, హాబీలు లేక మీకు ఆటవిడుపుగా ఉంటేందుకు (రిలాక్సింగులో) తోడ్పడే ఏ పనినైనా

చేపట్టండి. దైనందిన ఒత్తిళ్ళకు హాబీలు విరుగుడువంటివి. మనో ప్రశాంతత కోసం హాయిగా నడిచి రండి. వెచ్చటి నూనె మర్దించుకుని తలారా స్నానం చేయండి. సూర్యాస్తమయాన్ని కనువిందుగా చూడండి. లేక వీనులకు హాయిని గొలిపే మధుర సంగీతాన్ని వినండి.

చక్కటి సంతులిత ఆహారాన్ని భుజించండి : చక్కని సంతులిత ఆహారాన్ని భుజించండి. ఏ పూటా భోజనాన్ని మానకండి. సంతులిత ఆహారం రోజులో మీకు కావలసి వచ్చే శక్తిని అందిస్తుంది. వైద్యులు సూచించని మందులు వాడకండి. మద్యసేవనం బాగా తగ్గించండి. ఎందుకంటే ఒత్తిడిని తట్టుకోవడానికి మీకు శారీరక, మానసిక చురుకుదనం ఎంతో అవసరం. ధూమపానం కూడా నిలిపి వేయడానికి ప్రయత్నించండి.

ఏకాగ్రతతో ధ్యానం చేయండి : ఒక కదలికపై, ఒక ధ్వనిపై, ఒక మూర్తిపై లేక ఒక ఆలోచనపై మీ ధ్యానాన్ని కేంద్రీకరించటానికి ప్రయత్నించండి. కళ్ళు మూసుకోండి. గాఢంగా ఊపిరి పీల్చండి. తృటిలో మీరు ధ్యానంలో నిమగ్నులయిపోతారు.

స్నేహితులతో సంభాషించండి : మీకు తోడుగా నిలిచే ఆప్తులతో, స్నేహితులతో, కుటుంబ సభ్యులతో మీ ఒత్తిడిని గురించి మాట్లాడండి. స్నేహితులెప్పుడూ ఒత్తిడికి మంచి మందు వంటి వారు. రోజూ కొద్ది మోతాదు సంభాషణలు, ఎప్పటికప్పుడు సాంఘిక కార్యక్రమాలు, మనసులోని ప్రగాఢ అనుభూతులను, ఆలోచనలను అప్పుడప్పుడు ఇతరులతో పంచుకోవడం వంటివి ఒత్తిడిని బాగా తగ్గించి వేస్తాయి.

సకారాత్మక వైఖరిని అలవరచుకోండి : సకారాత్మక వైఖరిని (పాజిటివ్ ఏటిట్యూడ్) అలవరచుకోవడం అనేది ఒత్తిడిని నిర్వహించుకునేందుకు ఒక అత్యుత్తమ మార్గం. ఎల్లప్పుడూ జీవితం యొక్క ఉజ్వల రూపాన్ని గురించి ఆలోచించుకుంటే ఒత్తిడిని జీవితంలో ఒక భాగంగా తీసుకునేందుకు, సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన మానసిక శక్తిని, సంకల్పాన్ని ప్రసాదిస్తుంది. రోజూ డైరీ రాయండి. ఇవి మీ జీవితంలోని సకారాత్మక విషయాలను ధృవీకరించుకునేందుకు తోడ్పడుతుంది.

చిరునవ్వు ఖర్చులేని వరం : ఒత్తిడిని తట్టుకునే అత్యుత్తమ మార్గాలలో చిరునవ్వు ఒకటి. నవ్వుతో ముఖంలోని ప్రధాన కండరాలన్నీ సడలి రిలాక్స్ అవుతాయి. ఇది మీలో ఒక భావుక ప్రక్రియను ప్రేరేపించి మీకు ఎంతో హాయనిపించే అనుభూతిని కలిగిస్తుంది. అందుకే మరి ఎంత తరచుగా నవ్వితే మీకు అంత మంచిది.

ఒత్తిడిని నిర్వహించటం వల్ల ప్రయోజనాలేమిటి ?

ఒత్తిడిని నిర్వహించుకుంటే మీరు మీ జీవితాన్ని మరింత సంపూర్ణంగా ఆనందించగలుగుతారు. మీరు అందంగా కనిపిస్తారు. ఆనందంగా ఉంటారు. చురుకుగా, స్వతంత్రంగా ఉండగలుగుతారు. అందరితోనూ మరింత హాయిగా మసలగలుగుతారు. మీ నావకు మీరే నాయకులు. మీ జీవిత నావ, దానిని నడిపే దిశ పూర్తిగా మీ అధీనంలో ఉంటాయి.

ఇప్పుడిక ఒత్తిడిని గురించి, దానిని అధిగమించే వివరాల గురించి తెలుసుకున్నాం గదా! ఇది ఒక వైద్య సమస్య అని కూడా మీకు అర్థమయ్యే ఉంటుంది. కాబట్టి మీరు ఏమాత్రం ఒత్తిడికి గురైనా ఆలస్యం చెయ్యకుండా వెంటనే పైన సూచించిన పద్ధతులను అవలంబించండి. అప్పటికీ ఫలితం కన్పించకపోతే వెంటనే వైద్యుని సంప్రదించండి. దీనిని సమర్థవంతంగా అధిగమించ వచ్చుననే విషయాన్ని మరువకండి

(ది హిమాలయా డ్రగ్ కంపెనీ సౌజన్యంతో)

* అంపశయ్య నవీన్

మంచికి పోతే చెడు ఎదురయిందన్నట్టు...

ఓ సాహిత్య కార్యక్రమంలో పాల్గొనడానికి అనంతపురం వెళ్ళి తిరిగి హైదరాబాద్ వస్తున్నాను. రాత్రి పదిన్నర గంటలకు అనంతపురం బస్ స్టేషన్‌లో హైదరాబాద్ వెళ్ళే హైటెక్ బస్సెక్కాను. ఈ బస్సు తెల్లారగట్ల ఆరుగంటలకు హైదరాబాద్ చేరుతుందని మిత్రులు చెప్పి నన్నా బస్సెక్కించారు. బెంగుళూరు-హైదరాబాద్ జాతీయ రహదారి మీద నేనెక్కిన బస్సు చాలా వేగంగానే వెళ్తున్నది. ప్రయాణీకుల్లో చాలా మంది గురక పెడ్తూ హాయిగా నిద్రపోతున్నారు. నాకు ప్రయాణంలో అస్సలు నిద్రపట్టదు. అందుకని అర్ధరాత్రి దాటినా మెలకువతోనే ఉండి ఏవో ఆలోచనల్లో తేలిపోతూ ప్రయాణం చేస్తున్నాను. బస్సు ఒక్క కర్నూలులో మాత్రమే ఓ అరగంట సేపాగి మళ్ళీ బయల్దేరింది. కర్నూలు దాటిన అరవై కిలోమీటర్ల తర్వాత మా బస్సుకంటె ముందెళ్తున్న (తాడిపత్రి నుండి హైదరాబాద్ వెళ్ళే) హైటెక్ బస్సు మూలమలుపు తిరుగుతూ రోడ్డు పక్కకు దొర్లిపోయి బోల్తా పడిపోయింది. బస్సు టైర్లు పైకి, బస్సుబాడీ మొత్తం కిందకు పడిపోయింది. ఆ బస్సును చూడగానే ఆ బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులందరూ చనిపోయే ఉంటారనుకున్నాను. చాలా ఆశ్చర్యం కలిగించిన విషయమేమిటంటే రోడ్డు పక్కనే బోల్తా పడిపోయిన ఆ బస్సునుచూసి కూడా ఆ బస్సు వెనకనే వస్తున్న వేరే బస్సులూ, లారీలూ ఆగకుండానే వెళ్ళిపోతున్నాయి. మా బస్సు డ్రైవర్ మాత్రం మా బస్సును కొంచెం దూరం తీసుకెళ్ళి రోడ్డు పక్కన ఆపేశాడు. వెంటనే డ్రైవర్, కండక్టర్, బస్సు దిగి ఆ ప్రమాదం జరిగిన దగ్గరకు వెళ్ళారు. నేనూ, మరో ముగ్గురు మాత్రమే వాళ్ళతో బాటు వెళ్ళాం – మిగతా వాళ్ళంతా గాఢ నిద్రలో ఉన్నారు.

మేం వెళ్ళేటప్పటికే బోల్తా పడిపోయిన బస్సులో చిక్కుకుపోయిన కొందరు ప్రయాణీకుల్ని అక్కడకు చేరిన కొందరు వ్యక్తులు బయటకు తీయగలిగారు. రోడ్డు పక్కనే ఉన్న ఓ దాబాలో ఉన్న వాళ్ళు కొందరు వెంటనే పరుగెత్తుకొని వచ్చి ప్రమాదానికి గురైన బస్సులో చిక్కుకున్న ప్రయాణీకులను బయటకు తీసుకురాగలిగారు. బస్సు కిటికీలు చాలా వెడల్పుగా ఉండటం వల్ల లోపలున్న ప్రయాణీకులు బయటకు రాగలిగారు. మేం అక్కడకు వెళ్ళాక ఆ బస్సులో ఉన్న మిగతా ప్రయాణీకుల్ని కూడా క్షేమంగా బయటకు రప్పించగలిగాం.

బోల్తా పడిన బస్సులో ఇరవై మంది మాత్రమే ప్రయాణీకులున్నారు. వాళ్ళను మా బస్సులో కొందర్ని, మరో రెండు బస్సుల్లో కొందర్ని ఎక్కించారు. ప్రయాణీకుల్లో కొందరి దగ్గర సెల్‌ఫోన్స్ ఉన్నాయి. వాటి ద్వారా వెంటనే కర్నూలు బస్సు డిపో వారికి తాడిపత్రి నుండి హైదరాబాద్ వెళ్తున్న హైటెక్ బస్సు ఫలానాచోట ప్రమాదానికి గురైందని, ప్రయాణీకులందరూ క్షేమంగానే ఉన్నారన్న విషయాన్ని తెలియజేశారు. ప్రమాదానికి గురైన బస్సులోంచి ప్రాణాలతో బయటపడ్డవాళ్ళు తమను తాము నమ్మలేనట్టుగా కనిపించారు. అంత ప్రమాదానికి గురైన బస్సులోంచి క్షేమంగానే బయటపడటాన్ని కాసేపటి దాకా వాళ్ళు జీర్ణించుకోలేకపోయారు. వాళ్ళను రక్షించిన వాళ్ళందరికీ థాంక్స్ చెప్పారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కూడా తగలకపోవడం మమ్మల్నందర్నీ ఆశ్చర్యపరచింది. ఓ 40 నిముషాల తర్వాత మా బస్సు మళ్ళీ హైదరాబాద్ వైపు వేగంగా వెళ్ళసాగింది.

రోడ్డు పక్కనే బోల్తా పడిపోయిన బస్సును చూసి వెనక వస్తున్న చాలా బస్సులు, లారీలు, కార్లు కనీసం ఏం జరిగిందో కూడా తెలుసుకోకుండానే రయ్యిమని వెళ్ళిపోవడం, ఎవరో కొందరు మాత్రమే ప్రమాదంలో చిక్కుకున్న వాళ్ళకు సహాయం చేద్దామని అనుకోవడం నన్ను ఆశ్చర్యపరచింది. ఇదేమాట నా పక్కనే కూర్చున్న

నాతోటి ప్రయాణీకునితో అన్నాను.

"పడిపోయిన బస్సును చూసి ఎవరూ ఆగకుండా వెళ్ళిపోవడం నన్నేమీ ఆశ్చర్యపరచలేదండీ" అన్నాడాయన.

"ఎందుకు?" అన్నాన్నేను.

"ఎందుకో చెబుతాను వినండి... ఆ మధ్య నేనోసారి హైదరాబాద్‌లో ఉన్న బిర్లామందిర్ చూద్దామని వెళ్ళాను. ఆ రోజు బిర్లామందిర్ చాలా రద్దీగా ఉంది. అంతపెద్ద క్యూలో నిల్చోలేక మరోసారెప్పుడైనా లోపలకు అంటే గర్భగుడిలోకెళ్దాంలే అనుకొని కొంచెం దూరంగా... ఎవ్వరూ లేని ఏకాంత ప్రదేశంలోకెళ్ళి ఆ కొండమీంచి కనిపిస్తున్న హైదరాబాద్ నగర అందాలను చూస్తూ కూర్చున్నాను. ఈలోగా చీకటిపడింది. హైదరాబాద్ నగరమంతా రంగురంగుల విద్యుద్దీపాల కాంతితో మెరిసిపోతూ ఇంకా అందంగా కనిపించింది. ఈలోగా నేను కూర్చున్న చోటికే మరో వ్యక్తి – ఓ మధ్య వయస్కుడొచ్చి అక్కడున్న ఓ రాతిమీద కూర్చొని నాలాగే హైదరాబాద్ నగరాన్ని చూడసాగాడు.. అలా చూస్తున్న వ్యక్తికేమయిందో గానీ ఆ ఎత్తయినరాయి మీంచి కింద పడిపోయాడు. అతడు పడిపోయిన చోట అన్నీ రాళ్ళే. ఆ రాళ్ళకు కొట్టుకొని అతని తల చిట్లిపోయింది. బొలబొలా రక్తం కారసాగింది. అప్పుడు నాకేం చెయ్యాలో తోచలేదు. అక్కణ్ణించి వెళ్ళిపోదామా అనుకున్నాను. కానీ అతన్ని వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళితే బతుకుతాడేమో.. ఆ పని చేస్తే నేనో నిండు ప్రాణాన్ని కాపాడిన వాడినౌతాను గదా అనుకున్నాను. నేను వెంటనే ఆ బిర్లామందిర్‌లో చాలా ముందున్న చోటికి వెళ్ళి అక్కడో వ్యక్తి జారిపడి ప్రమాదానికి గురయ్యాడనీ, మీరెవరైనా వస్తే కలిసి అతన్ని కొండకిందికి తీసుకెళ్ళి హాస్పిటల్లో చేర్పిద్దామన్నాను. వాళ్ళందరూ నన్నో పిచ్చివాణ్ని చూసినట్టు చూశారు. వాళ్ళంతా దేవుని చూడటానికెళ్తున్నారు గానీ తోటి మనిషి ప్రాణాలు కాపాడటానికి రావడానికిష్టపడటం లేదు. ఎంతో మంది బతిమిలాడాక చివరకో యువకుడు నాతో రావడానికంగీకరించాడు. ఇద్దరం కలిసి ఆ వ్యక్తి పడిపోయిన చోటికి వెళ్ళి స్పృహ తప్పిపోయిన అతన్ని కొండకిందికి తీసుకొచ్చి ఓ ఆటో ఎక్కించాం. నాతో వచ్చిన యువకుడు అర్జెంట్‌గా పనుందని, నన్నే అతన్ని హాస్పిటల్‌కు తీసుకెళ్ళమని చెప్పి వెళ్ళిపోయాడు. నేనొక్కణ్ణే దగ్గర్లో ఉన్న ఓ హాస్పిటల్‌కు తీసుకెళ్ళి అతన్ని చూపిస్తే ఓ డాక్టరొచ్చి పరీక్ష చేసి ఆ వ్యక్తి చనిపోయాడని చెప్పేసి వెళ్ళిపోయాడు. అప్పుడు నేనేం చెయ్యాలి? ఆ ఆటోను చుట్టిముట్టిన కొందరు వ్యక్తులు "మీరా శవాన్ని తీసుకెళ్ళి పోలీస్ స్టేషన్లో అప్పగించండ"ని సలహా ఇచ్చారు. నేను అదే పని చేశాను. పోలీసు స్టేషన్‌కెళ్ళి ఇలా ఓ వ్యక్తి బిర్లాటెంపుల్ మీద నుంచి కిందపడ్తే నేను హాస్పిటల్‌కు తీసుకొచ్చానని, అతడు మధ్యలోనే చనిపోయాడని చెప్పాను. అంతే! అక్కడ డ్యూటీలో ఉన్న 'ఎస్సై' నన్ను లక్ష ప్రశ్నలడిగాడు. అతడెవరో నాకు తెలీదంటే నమ్మడు – అతన్ని నువ్వే బిర్లామందిర్ మీంచి తోసెయ్యలేదని నమ్మకమేమిటంటాడు. మీ ఇద్దరికేదో పాతపగ ఉండి ఉంటుంది. నువ్వే అతన్ని చంపి ఉంటావంటాడు. ఆ రాత్రంతా నన్ను పోలీసు స్టేషన్లోంచి బయటకు పోనీయలేదు. ఐదారుగంటలు లాకప్‌లో ఉంచారు. తెల్లారాక నేను ఫలానా ఆఫీసులో పని చేస్తున్నానని చెప్పాక ఆ ఆఫీసుకు ఫోన్ చేసి నేనో గౌరవ ప్రదమైన ఉద్యోగంలో ఉన్నానని, ఎలాంటి నేరాలు చేసిన దాఖలాలు లేవని తెలుసుకున్నాక నన్ను వదిలేశారు. ఎవరికయినా సహాయం చెయ్యబోతే జరిగేదిదే. కాబట్టి దారినపోతున్న కంపను తలకు తగిలించుకోవాలని ఎవడో మీలాంటి వాడో, నాలాంటి వాడో.. మరెవడో అమాయకుడు తప్ప ఎవరూ అనుకోరు-" అని చెబుతూనే నా పక్కన కూర్చున్న ప్రయాణీకుడు గాఢ నిద్రలోకెళ్ళిపోయాడు.

నేనూ ఆలోచిస్తూ ఉండిపోయాను. మనవాళ్ళు మంచికి పోతే చెడు ఎదురవుతుందని ఇందుకే అన్నారేమో! ప్రతి మంచిపని వెనక ఇలాంటి సమస్యలుంటాయనిపించింది. అలా అని అందరూ మంచి పనులు చెయ్యడం మానేస్తే ఈ ప్రపంచం ఏమైపోవాలి ? ◆

...్కలు కలపండి



రెక్కల గుర్రం

ఓసారి పాదుషా వేటకు వెళుతూ నసీరుద్దీన్‌ని వెంట తీసుకువెళతాడు. పాదుషా మాత్రం మంచి గుర్రంమీద కూర్చుంటాడు. కావాలనే నసీరుద్దీన్‌కి ఓ ముసలి గుర్రాన్ని ఇస్తాడు. ఆ గుర్రం అడుగు తీసి అడుగు వేయడం కూడా కనాకష్టంగా వుంది. ఇహ దానిమీద స్వారీ అనేసరికి నసీరుద్దీన్‌కి ప్రాణంమీదకి వచ్చింది. అయినా అలాగే ఓపిగ్గా ముందుకు పోతున్నాడు. సరిగ్గా ఆ సమయంలో వర్షం ప్రారంభమైంది. ఇక చూస్కోండి.... పాదుషా, ఆయన పరివారం మాత్రం వేగంగా వెళ్లిపోయారు. వర్షంతో పాటు వస్తున్న ఉరుములు, మెరుపులు చూసే సరికి నసీరుద్దీన్ గుర్రం బొమ్మలా నిలబడిపోయింది. ఇక ముందుకు కదలనని మొండికేసింది. దాంతో లాభం లేదనుకున్న



నసీరుద్దీన్ తన బట్టలు విప్పి చుట్ట చుట్టి గుర్రం కింద పెట్టాడు. వర్షం తగ్గాక ఏమీ ఎరగనట్లు బట్టలు వేసుకుని గుర్రం ఎక్కి వూళ్లోకి వెళ్లిపోయాడు. నసీరుద్దీన్‌ని చూచిన పాదుషాకు ఎంతో ఆశ్చర్యం వేసింది. అంత వర్షం పడినా నసీరుద్దీన్ బట్టలు ఏ మాత్రం తడవలేదే. ఎలాగబ్బా' అనుకున్నాడు. ఆయన మనసులో వున్న మాటను గ్రహించిన నసీరుద్దీన్ 'ప్రభూ మీరు నాకిచ్చిన గుర్రానికి రెక్కలున్నాయి. వర్షం మొదలవగానే అది రెక్కలు ఆడించి నన్ను ఎక్కడెక్కడికో తీసుకెళ్లింది. ఆ ప్రదేశాలు అందమైన వనాలతో ఎంతో బాగున్నాయి' అని చెప్పాడు. ఇదంతా విన్న పాదుషాకు నసీరుద్దీన్ అంటే అసూయ కలిగింది. రెండో రోజు మరలా వేటకు వెళ్దాం రమ్మన్నాడు పాదుషా. ఈసారి మాటల మధ్యలో చూచుకోకుండా ఎక్కినట్టు ఆ ముసలిగుర్రంమీద కూర్చున్నాడు పాదుషా. గోబీ ఎడారిలో నడుస్తుండగా వర్షం మొదలైంది. ఒక్క మెరుపును చూసిందో లేదో ఆ గుర్రం అలా నిలబడిపోయింది. ఎంత తన్నినా ముందుకు కదలలేదు. నసీరుద్దీన్ మాత్రం వర్షం ప్రారంభమైన మరుక్షణమే తన గుర్రం డొక్కల్లో ఒక్క తన్ను తన్ని ఆఘమేఘాల మీద వెళ్లిపోయాడు. పావం పాదుషా ముద్దగా తడిచిపోయి యింటికి చేరాడు. ఆరోజు జలుబుతో బాధపడుతూ గడిపాడాయన. అప్పుడు తెలిసింది పాదుషాకి మంచి గుర్రంకోసం నసీరుద్దీన్ వేసిన పాచిక అని.

...టిలో పెరిగే మొక్క

...్కను పెంచడానికి మట్టి
...కానీ మట్టి లేకుండా
...మొక్కలను ఆరోగ్యంగా
...లాగో చెప్పనా. ఒకటిన్నర
...ట్లే జాడీని తీసుకోండి.
...టరు నీరు పోయండి.
...ల్షియం నైట్రేట్, 0.2
...షియం నైట్రేటు, 0.2
...షియం సల్ఫేటు, 100
... ఐరన్ పాస్ఫేట్, 0.2
...రియాను ఆ నీటిలో
...డి. ఆ తర్వాత ఒక చిన్న
...కోండి. దాని వేళ్ల ఆ
...గేలా వుంచి మిగతా
...సా బయట వుండేట్లు
...మొక్క కదలకుండా
... సీసా మూతికే
...్ల మూతగా ఏర్పాటు చేయాలి. దానికి రంధ్రం చేసి
...డా మొక్క కాండం వెళ్లేటట్లు చేయాలి. ఈ మొక్క
...పెరుగుతుందో, మనం తయారు చేసిన నీటిలో
...రోగ్యంగా పెరుగుతుంది. మొక్క పెరగడానికి మట్టిలో
...కాలన్నీ మనం తయారు చేసుకున్న నీటిలో
...ు. అదన్నమాట



మేజిక్! మేజిక్!!

కలం స్నేహం

పేరు: జి.సనత్‌కుమార్,
వయసు : 10 సం॥
చదువు : 5వ తరగతి
హాబీలు : ఆటలాడడం, టీవీ చూడడం, కథల పుస్తకాలు చదవడం.
పూర్తి చిరునామా : జి.సనత్‌కుమార్, కేరాఫ్ జి.కె.ఫ్యాన్సీ స్టోర్స్, ఎంఆర్‌ఓ ఆఫీస్ ఎదుట, యర్రగొండపాలెం, ప్రకాశం.

పేరు: ఎం.కళ్యాణ్,
వయసు : 11 సం॥
చదువు : 5వ తరగతి
హాబీలు : ఆటలు ఆడడం, టీవీ చూడడం.
పూర్తి చిరునామా : ఎం.కళ్యాణ్, 5వ తరగతి, రాహుల్ స్కూల్, చీరాల-523155.

పదాల పదనిసలు

గో	?
రే	
చా	
పా	
ఠా	

ఒక్క అక్షరం కలపండి

గతవారం జవాబులు

లె	నిన్
	సన్
	జండ్
	టర్
	పర్

ఊహాల ఊదర - మాగ్నెట్ ఘుంచం

* రుక్మిణి

"బావోయ్.. బావోయ్..." సోమయ్య కిందా మీదా పడుతూ యమా గాభరాగా వచ్చి పడడంతో పచ్చబాబుకు చిర్రెత్తుకొచ్చింది. వచ్చీరాంగానే కర్చీలాక్కుని మెడకాయను ఒంటెలా బాబుకేసి సాచాడు - బాబుగారు సహించి పూరుకున్నాడు-

"బావోయ్.. ఓ అరడజను పట్కరానా... అబ్బే.. పెద్ద ధరేంలేవూ.. అయినా పూరా డబ్బులిపుడు కక్కనవసరం లేదు. ఆనక వాయిదాలుగా.. అసలు వాడే వచ్చి వసూల్లకు తగులుకుంటాడు-అబ్బో... జనాలు విరగబడి పోతున్నారు..

వాడిసొద భరించడం కష్టమనిపించి బాబుగారు ఓ చిన్న వురుము ఉరిమాడు - సోమయ్య గుటకలు మింగి అసలు విషయానికి వచ్చాడు- "బయోటెక్-మాగ్నటిక్ సామాగ్రి' - అబ్బో... కట్ చడ్డీలు.. నడుం బెల్టుపట్టీలు.. నీకు వద్దంటే చెప్పు.. అంతేగాని తిట్టకు."

బాబు అయోమయంగా చూశాడు. వాడు ఆగకుండా "బావోయ్.. సిలికాన్ బయోమాగ్నటిక్ లంగోటాలు..

"ఛ.. ఛ. నాకు లంగోటాలేంట్రా... నేనేమైనా వస్తాదునా.. గోదాలోకి దిగి కలబగేదిగానుందా... ఛ.." బాబు ఛీత్కరించుకున్నాడు.

"సంబడం... అసలు సంగతివింటే ఎగిరి గంతులేస్తవ్.. అన్నట్టు లోపల అక్కయ్యుందా.. లేదుగదా.. (తనను తానే సమాధానపరుచుకుని - పూర్తి లోగొంతుకతో-) బావోయ్.. ఆ లంగోటా వాడితే ధాతుపుష్టి. వీర్య వృద్ధీ... అబ్బో.. మగతనానికి అది ఫస్టుక్లాసు పరికరం..!"

బాబుగారు వాడి చెంప పేల్చలేదుగానీ.. చెవులు మాత్రం దొప్పల్లా రిక్కరించి ఆసాంతం వింటున్నాడు.. వింటున్న కొద్దీ నోట్లో లాలాజలం.. ఒంట్లో ఒకలాంటి వణుకుదు ప్రారంభమై అప్రయత్నంగా మీసం మీద చెయ్యేసి పన్లో పనిగా గెడ్డాన్ని కూడా రుద్దుకున్నాడు.

"చాల్చాల్లే.. మీ అక్కయ్య వింటే మనిద్దరి తోలు వలుస్తుందిరా గాడిదా...

"హవ్వ.. తోలు తెల్లబడడానికీ.. నిగారింపులక్కూడా వున్నై! బావోయ్.. అచ్చం ముర్రే గొర్రె పాలతో తయారైన క్రీము సబ్బు.. అబ్బో... దాంతో ఓ మండలం రోజులు ఒళ్ళు రుద్దుకుని స్నానం కానిస్తే అంతే..

"తోలుగానిపూరా వూడిపోతుందా...!" బాబుగారు హడలిపోతూ అడిగాడు. "ఛ. ఛ. నెర్రోజుల్లో మనిషి మాయం.. అహహః.. వయసు మాయం.. అదేబావా.. అసలు ఒంట్లో నుండి బయోటెక్ కాంతి పుంజాలే పుంజాలు.. పుంజాలు తెంచుకునీ...

"నెమ్మదిరా గాడిదా.. అవతల ఆడాళ్ళు వింటే మనతోలు సాలిం వలుస్తరు.. మిడికేదేదో రహస్యంగా మిడుకు!" రుసరుసలాడాడు బాబుగారు.

"ఇది 'బయోటెక్' యుగం బావా.. మన భవిష్యత్తంతా దాన్దే.. అబ్బో.. ఒంటెకొవ్వూ.. కుందేలు రగతం.. రెండూ ఒకటికాదు గదా.. కానీ సంకరం చేసి తైలం వండేశారు... అబ్బో.. తెల్లవెంట్రుకలు మటాష్..

"నెత్తికిపూసుకునేదా...? దానికి బోల్డన్ని రంగుల కంపెనీలున్నాయి గదరా...!"బాబు తేలిగ్గా కొట్టి పారేస్తూ చప్పరించేసినట్లు నటించాడు.

"తెలివి తెల్లారినట్లే వుంది. తెల్లబొచ్చుకు రంగులు పూస్కోటం గ్రీకు పద్ధతి.. అహః.. ఈ ఒంటె - కుందేలు తైలాన్ని ఏకంగా పూటకో చెంచాడు చొప్పున లోపలికి పరగడుపున లాగించెయ్యడవే.. అంతే!"

బాబుగారికి మూర్ఛ వచ్చినంత పనయ్యింది- "ఓరి వెధవా.. అది వికటించి వాంతులూ.. విరేచనాలూ తగులుకుంటే - పైకే.. పరలోకానికే గదరా!" అయితే సోమయ్య బావగారి వంక విచారంగా కడు జాలిగా చూశాడు.

"బావా-బయోటెక్.. నీ కీళ్ళ నొప్పులకు రోజూ మాత్తర్లు మింగుతావ్. లాభం లేదు.. పులిమీసాలను గాడిద మూత్రంతో ఏనుగు లద్దె పిడతల్లో పుటం పెట్టిన అరుకు మందు.. అది ఒకే ఒక్కసారి పూసుకుంటే మోకాళ్ళు హాంఫట్...

బాబుగారు హతాశుడయ్యాడు. వీడు వివరం గోప్యంగా చెప్పకుండా టముకు వాయించినట్టు గంగాళం నోరేసుకుని బజాయిస్తాడు. ఎంతయినా గుట్టూ మట్టూ లేని యవ్వారం!

"బావా.. మన చెంద్రబాబుగారు మొత్తం బయోపార్కులు పెట్టి సకల జనుల సర్వరోగాలకూ.. బాధలకూ చిట్కాలు తయారు చేయింపిస్తున్నాడు. కోట్ల మందికి ఉపాధి కల్పనా.. ఉద్యోగాలు.. అబ్బో.. ఇంకా మన 'స్వర్ణాంధ్ర' ముందు ముందుకు దూసకపోవడానికి ప్రపంచంలోని గొప్ప కంపెనీలన్నీ హైద్రాబాదుకు చేరిపోతున్నాయి. బయోద్రాబాదు జిందాబాద్.

సోమయ్య గొంతు పెకిలి కప్పు లేపే సమయంలో బాబుగారి భార్య రుసరుసమని బయట్నుండి రావడంతో సోమయ్య టక్కున నోరుమూశాడు.

"అయ్యో.. హయ్యో... ఇంటో ఏం చేస్తున్ను.. గవతల సర్కులన్ని జెనాలు కాకుల్లా ఎగేసుకపోతుంటే.. మీరు చేతులు గట్టుకుని సోద్యం చూడండి...!" అని తగులుకుంది.

"సరుకులేందే!" బాబుగారు గొప్పగా చుట్టోటి వెలిగించి గుంభనగా అడిగాడు. "గనే.. బయ్యో... గొయ్యో.. మాగ్నటీకం పరుపులు.. అబ్బో... ఒక లక్ష పారేస్తే పాయె ఒకటి కొనిపెట్టండి.. రోజూ మనం చెరోగంట దానిమీద పండుకుంటే.. (రసవత్తర సీను క్లయిమాక్సుకు చేరుతుందని నమ్మకం కలగ్గానే చడీ చప్పుడు లేకుండా సోమయ్య అచట నుండి జారుకున్నవాడాయెను!) మీ కీళ్ళ నొప్పులు.. నా కాళ్ళ మంటలు... మీ ఆయాసం.. నా ఉబ్బసం.. అన్నీ.. అన్నీ నయం...!"

ఆవిడ అట్లా అనంగానే బాబుగారికి బయోటెక్ చడ్డీ గుర్తుకు వచ్చి ఒక్కసారే మెలికలు తిరిగి అమితంగా వుద్రేక పడిపోయి ఆవిడకు మరి కుసింత దగ్గరగా జరిగి "మరి ఇద్దరం కలిసి బబ్బుంటేనో..!" అని చిలిపిగా అడిగాడు.

"సంబడం.. గదే చెప్పేది - సోది! మనిద్దరమే.. రోజూ గట్టా అయిదారు గంటలు దాన్మీద పండుకుంటే మరింక మనకు కాన్సరూ.. బీ.పీ-టీబీ-అల్సరు.. మధుర మేహం.. అబ్బో... ఏవండీ.. ఒక్కటంటే ఒక్కటి కొనిపారేయండి.. పైగా ఉచితంగా మనకు అదే వాడు అమ్మెటోడు రకరకాల కలల్ని కూడా ఫ్రీగా అందిస్తాడట... భలే ఛాన్సు"

బాబుగారి బుర్రంతా గిర్రున తిరిగిపోయేంతలో వీధిలో గొప్ప కలకలం హాహాకారాలతో బాటు పరమ బడబూతులు కూడా వినిపించాయి.

"అరె.. బయోటెక్ మాట చెప్తే బడితే ఇరిగిపోద్ది (వామ్మో.. వామ్మో) మాగ్నటిక్ అంటివా మాడుకాయ మసి.. అరె.. నీ.. తన్నంద్రా.. అన్నీ బోగస్.. అంతా చండాలం చేసి పారేస్తిరి.. బయో అంటే గొయ్యిలో నూకుతం.. తిండి తిప్పల్లేక.. తాగడానికి సుక్కనీళ్ళు దొరక్క ఎండల్ల పడి మేం తిరుగుతం-ఎలకల్ని సంపితింటం.. 'బయో' అని సంకరం అనీ.. వంగడాలనీ.. విప్లవ విత్తనాలంటారు... తన్నంద్రా.. హమ్మయ్య పోలీసులు.. రంద్రండి.. వాళ్ళే వీళ్ళ పనిబడతలేదు!" యాద్గిరి బయట కకావికలంగా కేకలు పెడుతుండడంతో బాబుగారి భార్యగారు నివ్వెరపడిపోయారు. "ఏందె.. ఏమాయె.. మొహం అట్లా మాడిపోయిందేం!"

"ఏంలేదు.. రొమ్ము కాన్సరు రాదన్జెప్పి వాడు నాకో బయోటెక్ బ్రాసరీ అంట గట్టిండు-ఛీ...పాడు.. వీడి కొంపగూల.." ఆవిడగారు ఏకధాటిగా తిట్లకు లంకించుకుంది. ◆

* పీపీ

ఇంటిపనుల్లో ఇంటలిజెన్సు

ఒక్క చేత్తో ఇల్లు నడిపే గృహలక్ష్ముల కన్నా ఇలలో మేధావులెవరని ప్రశ్నిస్తుంది మా పెద్దక్క. అదైతే ప్రొఫెసర్‌గా పని చేస్తుందనుకోండి. ఆమె నిర్వచనం ప్రకారం (అందరు చెప్పేది అదేనట) ఎక్కువ సమాచారాన్ని తక్కువ సమయంలో విశ్లేషించి అందరికీ ఉపయోగపడే పాఠాలు తీయగలిగిన వారు మేధావులట. ఆ విధంగా చూస్తే తన కొద్ది సమయాన్ని, శక్తిని ఇంటిల్లిపాది అవసరాలకు అనుగుణంగా అవలీలగా ఉపయోగించగల సామర్థ్యం ఇల్లాలికి మాత్రమే వుంటుందనేది ఆమె వాదన. ప్రొఫెసర్‌గా తాను లేకపోయినా కాలేజీ లక్షణంగా జరిగిపోతుంది గాని ఇంట్లో మాత్రం తను లేకపోతే క్షణం గడవదని ఆమె అనుభవం. అంటే అసలు నడవదని కాదు, ఇల్లు ఇల్లులా వుండదని.

ఇంట్లో వాళ్లందరికీ అదే టైమింగ్సు, కొన్ని ఉమ్మడి అవసరాలు, మరికొన్ని ప్రత్యేక అవసరాలు. ఇందులో ఎవరూ రెండోవారి గురించి ఆలోచించరు. అవన్నీ అమ్మ లేదా ఆవిడ చూడాలనుకుంటారు. నిజానికి తమకు ఏం కావాలో చెప్పను కూడా చెప్పరు. సర్వజ్ఞురాలిలా ఆవే తెలుసుకోవాలనుకుంటారు. సర్వాంతర్యామిలా అన్నిటా కనిపించాలని, అన్ని సమకూర్చాలని కోరుకుంటారు. కోప్పడతారు. అలుగుతారు. ఏడుస్తారు. అన్నిటినీ మించి స్తంభించి పోతారు. మేఘాలు వర్షించినట్టు, సూర్యుడు కాంతి నిచ్చినట్టు అమ్మ ఆటోమాటిగ్గా ఇవన్నీ చేసేయగలదనే గట్టి నమ్మకంతో వుంటారు. నిజానికి అమ్మ కూడా మనిషేనని, ఆమెకూ పరిమితులుంటాయని, ఆఫీసుకు కూడా వెళ్లాలని మాత్రం గుర్తుంచుకోరు. వాళ్లు అలా అనుకోవడం అమ్మలకూ సంతోషమే. అందుకే శారీరక, మానసిక సామర్థ్యాన్ని మించి హైరానా పడుతుంటారు. అందుకోసం ఎవరికి ఏమి కావాలో, ఏది ఇష్టమో, ఏది అయిష్టమో దాదాపు మననంలో ముద్రించేసుకుంటారు. సర్వకాల సర్వావస్థల్లోనూ వారు ఈ గుణాన్ని కాపాడుకుంటారు. విశ్వనాథ్ "శంకరాభరణం"లో చితికిపోయిన శంకరశాస్త్రి ప్రాణస్నేహితుడైన లాయర్ ఇంటికి వెళ్లినపుడు ఆమె మజ్జిగ ఇచ్చి వెళ్తుంటే ఉప్పుతక్కువ ఏది? అని అడుగుతాడు భార్యను. అంటే శాస్త్రి ఉప్పు తక్కువ వేసుకునే సంగతి ఆమె పూర్తిగా జ్ఞాపకం పెట్టుకుందన్న మాట అంత సంక్షోభంలోనూ. ఈ గుణమే ఇల్లాలికి మేధావి లక్షణాన్ని సంతరింపజేస్తుంది.

సంతోష విచారాలతో నిమిత్తం లేకుండా, తన మనస్థితితో ప్రమేయం లేకుండా వున్నంతలో ఇంటిల్లిపాదీ ఇబ్బంది పడకుండా నడిపించడమెలాగో తెలుసుకోవాలంటే పరిస్థితిపై అద్భుతమైన అవగాహన వుండాలి. ఒక్కొక్కరిని విడిగానూ, వారి స్నేహాలు, భావాలతో సహా చదివేసి వుండాలి. వారు ఎప్పుడు ఏ విషయానికి ఎలా ఎందుకు ప్రతిస్పందిస్తారో, తిరిగి దారికి తేవడం ఎలాగో తెలిసుండాలి. ఇంటి ప్రయోజనాలు ప్రతిష్ట దెబ్బతినకూడదనే తాపత్రయం ఎలాగూ వుంటుంది. ఇన్ని అంశాలు బేరీజు వేసుకుని ఇంటికి, ఇంట్లో వారికి నాయకత్వం (కనీసం సేవల ద్వారా అనధికారికంగానైనా) వహించాలంటే ఇల్లాలి మేధ ఎంత శ్రమించాలి? మరెంత ఆరాట పడాలి? ఇంకెంత మదనపడుతుండాలి? ఎవరికి ఏది వచ్చినా వాళ్లకు మించి స్పందించడంలో సాటి వుండని సవ్యసాచి పాత్ర నిర్వహించే వారిది మేధావితనం కానట్టూ కేవలం పత్రాలు సమర్పించడమే ప్రమాణమైనట్టు మాట్లాడితే ఒప్పుకోనంటుంది మా పెద్దక్క.

ఇల్లు ఇల్లాలు అన్నారు. ఇంటిపని అన్నారు. కాని ఆ ఒక్కమాటలో ఎన్ని రకాలైన పనులు- మానసిక శారీరక శ్రమకు గురి చేసేవి ఇమిడి వున్నాయో గుర్తించగలిగితే ఇంటిని నిర్వహించడంలో మనకు ఒక మేనేజరు, ఒక ఆర్గనైజరు, ఒక ప్రమోటరు, ఒక ఫిలాసఫరు, ఒక మోటివేటరు, ఒక వర్కరు, ఒక ఓనరు, ఒక అనలైజరు, ఇలా అనేక రూపాలు పెనవేసుకుని దర్శనమిస్తాయి. శరీర కష్టం ఎప్పుడూ గౌరవనీయమైంది. పొద్దున లేచింది మొదలు అర్ధరాత్రి దాకా అన్ని రకాల చాకిరీ చేసే ఆడవాళ్లు శారీరక శ్రమతో పాటు ఇన్ని రకాల పనులు అనునిత్యం చేసేస్తున్నారు. అందుకే ఆలోచించిన కొద్దీ నాకు మా పెద్దక్క మాటలు తర్క బద్ధంగానే తోస్తున్నాయి.

కాకపోతే దైనందిన భారాలలో బాధ్యతలలో కూరుకుపోయిన గృహిణులకు స్వీయాభివృద్ధిని గురించి యోచించే తీరిక గాని, దాని కోసం కృషి చేసే ఓపిక గాని వుండవు. అమ్మ అందరికీ పెట్టి తను-పస్తు పడుకుంటుందనే సెంటిమెంటును అలా వుంచినా అనుదినం అనేక విషయాలలో వారు ఆ త్యాగం చేస్తుంటారు. స్త్రీ నిత్య జీవితంలో లెక్కలేనన్ని చిన్న చిన్న త్యాగాలు చేస్తుంటుందన్నది లెనిన్ మహాశయుని మాట. అందుకే ఇంటి నిర్వహణ అంటే అంట్లు తోమడం, బట్టలుతకడం అనుకోకుండా దాన్ని నడిపించడంలో ఆ ఇల్లాలి సేవల బహుముఖీనతను గుర్తించడం సంస్కారమనిపించు కుంటుంది. ◆



సమైక్యతకు చిహ్నం ఖాదర్ లింగా క్షేత్రం

*** రాకెట్ల వీరన్న**

హిందూ ముస్లింల సమైక్యతకు, సహజీవనానికి నిదర్శనం ఆ క్షేత్రం. అదే శ్రీశ్రీశ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి క్షేత్రం. కర్నూలు జిల్లాలోని కౌతాళం మండల కేంద్రంలో ఉన్న ఆ క్షేత్రం ఎంతో మంది హిందూ, ముస్లింలను ఏకం చేసింది. అక్కడికి ముస్లింలు ఎంత సంఖ్యలో వస్తారో అంతే సంఖ్యలో హిందువులు కూడా వస్తారు. హిందూ ముస్లింలని ఏమాత్రం భేదభావాలు లేకుండా వారు స్వామిని దర్శించి పూజిస్తారు.

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన శ్రీ ఖాదర్ లింగా స్వామిని దర్శించడానికి భక్తులు అధిక సంఖ్యలో అమావాస్య రోజు, ప్రతీ సోమ, గురు వారాల్లో వస్తారు. ఈ రోజుల్లో వచ్చే వేలాది మంది భక్తులకు ఇక్కడ అన్ని సౌకర్యాలను ఇక్కడి ట్రస్టు ఏర్పాటు చేస్తోంది. ఉరుసు సందర్భంగా లక్ష మందికి పైగా స్వామిని దర్శిస్తారు.

ఖాదర్ లింగాస్వామి ఈ కౌతాళంలో 298 ఏళ్ళ క్రితం సమాధి అయినట్లు చరిత్ర చెబుతోంది. ఈయన కర్నాటకలోని బీదర్ జిల్లా చాపురం గ్రామంలో జన్మించారు. స్వామి వారి అసలు పేరు హజరత్ ఖాజా సయ్యద్ షా అబ్దుల్ ఖాద్రీ హుసేని చిస్తి. ఆయనే ఖాదర్ లింగా స్వామిగా మారిపోయారు. దీనికి కూడా కారణం లేకపోలేదు. కర్నాటక రాష్ట్రంలోని బీజాపూర్‌లోని అమీనుద్దీన్ ఆలి అలా షేర్ - ఎ - ఖుదా వారికి ఖాదర్ లింగాస్వామి 12 సంవత్సరాలు శిష్యరికం చేశారు. గురువు ఆజ్ఞానుసారం మానవుల్లో మత మౌఢ్యాన్ని తొలగించి స్నేహ భావాన్ని, మత సామరస్యాన్ని చాటేందుకు కర్నాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని కౌతాళం గ్రామానికి వచ్చారు. అయితే ఇక్కడ ఆయన చాలా ఎదురు దెబ్బలు తిన్నారు. ఆయన మెడలో లింగాన్ని ధరించడంతో ఇక్కడి శై[illegible] వ్యతిరేకించారు. ఒక ముస్లిం శైవ [illegible] చిహ్నమైన లింగాన్ని ధరించడ[illegible] ఓర్వలేకపోయారు. భగవంతుడు ఎవరికీ సొంతం కాదని, పరమేశ్వరుని ప్రతీక అయిన లింగంపై ఎవరికీ హక్కు లేదని వాదించాడు. శైవమతస్థులను సమావేశ పరచి వారిమెడలో వున్న లింగాలను బావిలో వేయాలని, వాటిని తాను రప్పించి ధరించగలిగితే, తాను ఆక్రమించుకున్న స్థలాన్ని గ్రామస్థులు శాశ్వతంగా ఇవ్వాలని, ఒకవేళ తాను విఫలమైతే గ్రామాన్ని వదిలి వెళ్తానన్నారు. ఈ పరీక్షలో స్వామి నెగ్గగా, ఆయన మహిమను చూసిన శైవులు, గ్రామ ప్రముఖులు. ఆనాటి నుండి ఆయనను ఖాదర్ 'లింగస్వామి'గా (జగద్గురు ఖాదర్ లింగస్వామి) పిలిచారు. ఆ విధంగా ఆయన శ్రీ జగద్గురు ఖాదర్ లింగస్వామిగా ప్రసిద్ధి నొందారు. మానవుడు పూజిస్తున్న భగవంతుడు ఏ మతానికీ సొంతం కాదని, మతం అనేది మనిషి, మనిషికీ మధ్యనే కాని మనసుకు కాదని నిరూపించి, మత సామరస్యానికి, ఐక్యతకు, ప్రతీకగా నిలిచాడు.

స్వామివారిని దర్శించడానికి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుండి వస్తారు. ఇక్కడ జరిగే ప్రత్యేక పూజాసమయాల్లో (ఉరుసు) కర్నాటక రాష్ట్రంలోని మైసూర్, గుల్బర్గా, బెంగుళూరు, బీజాపూర్, శివమొగ్గ, చిక్‌మగళూరు, హోస్పేట, దావణగేరి, హుబ్లి, తమిళనాడులోని సేలం, కోయంబత్తూరు, కేరళ నుండి బస్సులు వస్తాయి. అంతేకాక, కర్నాటకలోని కొప్పాక, గంగావతి, సింధనూర్, బళ్ళారి నుండి బస్సు సౌకర్యాలున్నా ఈ క్షేత్రానికి జిల్లా కేంద్రమైన కర్నూలు నుండి డైరెక్ట్ బస్ లేకపోవడం విడ్డూరంగా ఉంది. కర్నూలు నుండి, ఆదోని లేదా ఎమ్మిగనూరు వచ్చి బస్సు ఎక్కాలి.

ఈ క్షేత్రానికి (దర్గాధర్మకర్తగా) ధర్మకర్తగా, పీఠాధిపతిగా, ముక్తవల్లిగా సయ్యద్ షా సాహెబ్ పీర్ కొనసాగుతున్నారు. ఈయన 10వ పీఠాధిపతి. సయ్యద్ షా సాహెబ్ పీర్ సందర్శకుల కోసం ఇక్కడ ఎన్నో ఏర్పాట్లు చేశారు. భక్తుల విడిదికోసం 8 లక్షలతో వరండా, 5 లక్షలతో భోజనశాల, 12 లక్షలతో స్వామి సమాధి చుట్టూ గ్రానైట్‌తో నిర్మాణ పనులు, 1 లక్షతో విద్యుత్, నీటి సౌకర్యం కావించారు. ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు ఉత్సవాలకు ప్రభుత్వం తస్తీక్‌గా రు.562-60పైసలు ఇస్తుంది. 1984 నుండి 10వ పీఠాధిపతిగా కొనసాగుతున్న సయ్యద్ షా సాహెబ్ పీర్ ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి జరిగింది. ◆

ఆల్‌టైం గ్రేట్ వసీం అక్రమ్



వసీం అక్రం.. ఈ పేరు వినగానే బ్యాట్స్‌మెన్ గుండెల్లో రైళ్లు పరుగెత్తుతాయనడంలో సందేహంలేదు. స్వింగ్ బౌలింగ్‌లో ఉన్న వాడిని ప్రపంచానికి తెలియజేసిన అద్భుతమైన బౌలర్. గత 19 ఏళ్ళుగా పాకిస్తాన్ జట్టులో సభ్యుడిగా, కెప్టెన్‌గా విస్తృత సేవలందించాడు. 37 ఏళ్ల వయసులోనూ తనలో చేవతగ్గలేదని నిరూపిస్తూ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో జరుగుతోన్న వరల్డ్‌కప్‌లోనూ పాక్ జట్టుకు ప్రధాన బౌలర్ పాత్రను పోషిస్తున్నాడు. తన క్రీడాజీవితంలో అనేక వడిదుడుకులు ఎదురైనప్పటికీ వెనకడుగువేయలేదు. ఓటమి దశలో ఉన్న తన జట్టును అనేక సార్లు తన బౌలింగ్ ప్రతిభతో ఒడ్డుకు చేర్చాడు. వన్డేల్లోనూ, టెస్టుల్లోనూ అలుపెరగకుండా ఆడుతోన్న అక్రం అనేక రికార్డులను సొంతం చేసుకున్నాడు. వరల్డ్‌కప్‌లో హాలెండ్ బ్యాట్స్‌మెన్ స్టాథమ్‌ను ఔట్ చేయడం ద్వారా వన్డేల్లో 500 వికెట్లు తీసుకున్న ఏకైక బౌలర్‌గా అక్రం మరో రికార్డును తన పేర రాసుకున్నాడు. 1992 వరల్డ్‌కప్ ఫైనల్లో ఆల్‌రౌండర్ ప్రతిభతో పాక్‌ను విశ్వవిజేతగా నిలపడమే కాక మ్యాన్ ఆఫ్‌ది ఫైనల్ అవార్డు కైవసం చేసుకున్నాడు. 1999 వరల్డ్‌కప్‌లో జట్టుకు నాయకుడిగా పాకిస్తాన్‌ను ఫైనల్‌కు చేర్చినప్పటికీ కప్ గెలుచుకోవడంలో విఫలమై జట్టులోనే స్థానాన్ని కోల్పోయాడు. అయినా వెరవక తన ప్రతిభను నిరూపించుకుని మళ్లీ వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు.

*** సుధాకర్ నర్వనేని**

జూన్ 3, 1966లో లాహోర్‌లో జన్మించిన వకార్‌కు స్కూలు స్థాయి నుండే క్రికెట్‌పై మక్కువ ఉండేది. 18 ఏళ్ల వయసులోనే పాకిస్తాన్ జట్టుకు ఎంపిక అయ్యాడు. 1984లో ఆక్లాండ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా టెస్టుల్లో అరంగేట్రం చేసిన అక్రం ఇప్పటి వరకు 104 టెస్టుల్లో పాకిస్తాన్‌కు ప్రాతినిథ్యం వహించాడు. తన టెస్టు జీవితంలో 22.64 సగటుతో 2898 పరుగులు చేశాడు. జింబాబ్వేతో జరిగిన ఒక టెస్టులో ఎనిమిదో బ్యాట్స్‌మన్‌గా బ్యాటింగ్‌కు వచ్చి 257 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ఆదుకున్నాడు. అదే మ్యాచ్‌లో 11 సిక్సర్లు కొట్టిన అక్రం టెస్టులో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా చరిత్రకెక్కాడు. 414 వికెట్లు పడగొట్టి టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసుకున్న పాక్ ఆటగాడిగా రికార్డు నమోదు చేశాడు. తన బౌలింగ్ ప్రతిభతో అనేక టెస్టు మ్యాచ్‌లను సునాయాసంగా గెలిపించాడు. 1984లో ఫైసలాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా వన్డేల్లోకి ప్రవేశించిన అక్రం ఇప్పటి వరకూ 354 వన్డేల్లో పాక్ తరపున ఆడాడు. వన్డేల్లో 16.54 పరుగుల సగటుతో 3707 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 86. ఇక వన్డేలో వికెట్లు కూల్చడం అంటే సరదా అని చెప్పుకునే అక్రం 502 వికెట్లు తీసుకున్నాడు. ఒకే ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు ఆరు సార్లు తీసుకున్న అక్రం వన్డేల్లో ఎక్కువ సార్లు ఐదు వికెట్లు తీసుకున్న బౌలర్‌గా చరిత్ర కెక్కాడు. ఇక ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఏకంగా 868 వికెట్లు సాధించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన లాంక్‌షైర్‌కు కూడా ప్రాతినిథ్యం వహించిన అక్రం పాకిస్తాన్ ఎయిర్‌లైన్స్ జట్టులోనూ సభ్యుడు. వన్డేల్లో ఓవర్‌కు సగటున 3.89 పరుగులిచ్చిన అక్రం టెస్టుల్లో ఓవర్‌కు కేవలం 2.5 పరుగుల చొప్పున సమర్పించుకున్నాడు. ఇప్పటి వరకూ సుదీర్ఘంగా క్రికెట్ ఆడిన ఏ ఆటగాడూ ఇంత పొదుపుగా బౌలింగ్ చేయలేదంటే వసీం అక్రం నైపుణ్యం అర్థమవుతుంది. వన్డేల్లోనూ, టెస్టుల్లోనూ రెండేసి సార్లు హ్యాట్రిక్ తీసుకున్న ఏకైక బౌలర్ అక్రమే.

వన్డేల్లో

బ్యాటింగ్

మ్యాచ్‌లు	పరుగులు	సగటు	అత్యధికస్కోరు
354	3707	16.54	86

బౌలింగ్

మ్యాచ్‌లు	వికెట్లు	సగటు	బెస్ట్
354	502	23.52	5-15

టెస్టుల్లో...

బ్యాటింగ్

మ్యాచ్‌లు	పరుగులు	సగటు	అత్యధికస్కోరు
104	2898	22.64	257

బౌలింగ్

మ్యాచ్‌లు	వికెట్లు	సగటు	బెస్టు
104	414	23.62	7-119

వివాదాల్లో...

వసీం అక్రం బౌలర్‌గా ఎంత పేరు గడించాడో వివాదాస్పదుడిగానూ అంతే పేరొందాడు. 1992 వరల్డ్‌కప్‌కు ముందు పాక్ క్రికెట్ బోర్డుతో గొడవ పడి ఆడటానికి నిరాకరించిన అక్రం అప్పటి కెప్టెన్ ఇమ్రాన్‌ఖాన్ సూచన మేరకు జట్టులో కొనసాగాడు. ఆ వరల్డ్‌కప్‌లో పాక్‌కు కీలక ఆల్‌రౌండర్‌గా సేవలందించాడు. మాజీ ఆటగాళ్లు మియాందాద్, ఇమ్రాన్ ఆదర్శం అని చెప్పే అక్రంకు ప్రస్తుత పాకిస్తాన్ జట్టులో ఎవరితోనూ సరైన సంబంధాలు లేవు. 1990వ దశకంలో పాక్‌కు కొంత కాలం కెప్టెన్‌గా వ్యవహరించిన అక్రం అనేక వివాదాల్లో ఇరుక్కున్నాడు. మ్యాచ్ ఫిక్సింగ్ విమర్శలు సైతం ఎదుర్కొన్నాడు. అక్రం కెప్టెన్‌గా ఉంటే తాము మ్యాచ్ ఆడబోమని ఆటగాళ్లు భీష్మించుకొని కూర్చోడంతో అక్రం జట్టులో నుండే వైదొలగాల్సి వచ్చింది. అయితే కొద్దికాలానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, ఆటగాళ్లు అక్రం లేని లోటు గుర్తించి మళ్లీ జట్టులోకి రమ్మని కోరడం విశేషం. ◆

అక్రం రికార్డులు...

- వన్డేల్లోనూ, టెస్టుల్లోనూ రెండు సార్లు హ్యాట్రిక్ తీసుకున్న బౌలర్
- వన్డేల్లో ఆరు సార్లు ఐదు వికెట్లు తీసుకొన్న బౌలర్
- ఎనిమిదో నెంబర్ ఆటగాడిగా డబుల్ సెంచరీ సాధించాడు.
- ఒక టెస్టు ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్
- వన్డేల్లోనూ, టెస్టుల్లోనూ 400 వికెట్లకు పైగా తీసుకున్న ఏకైక బౌలర్
- వరల్డ్‌కప్‌లో అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్.

కథ

నామినీ

✻ రాణీ పులోమజా దేవి

కృత్తివాస్, నేనూ ఒకే ఊర్లో పుట్టి పెరిగాం. చిన్నప్పటి నుండీ చదువులో చురుగ్గా ఉండేవాడు వాడు. నేను మామూలుగా ఉండేవాణ్ణి. వాళ్లిల్లు, మా ఇల్లు పక్కపక్కనే ఉండేవి. మేము ఆర్థికంగా కాస్త ధనవంతులమనే చెప్పాలి. కానీ కృత్తివాస్‌ది మాత్రం బాగా బీదకుటుంబం.

ఆ ఊర్లో ఉన్న ఒక ఎకరంపొలమే వాళ్ళ ఆస్తి. హైస్కూల్‌చదువు వరకూ ఏ ఇబ్బందీ రాలేదు. ఉన్న ఊళ్ళో జరిగిపోయింది. టెన్త్‌క్లాస్‌లో స్కూల్‌ఫస్ట్ వచ్చాడు కృత్తివాస్. ఎలాగైనా వాణ్ణి చదివించి తమ బడుగు జీవితాల్లో మార్పు తేవాలని వాళ్ళ నాన్న ఆశ. అందుకే ఉన్న కాస్త పొలాన్ని తాకట్టు పెట్టి, వాణ్ణి పై చదువులకు నేను చేరిన కాలేజీలోనే చేర్పి నేనున్న హాస్టల్‌లోనే ఉంచాడు.

తల్లిదండ్రుల కష్టం తెలిసిన కృత్తివాస్ ఏ రోజూ డబ్బును, కాలాన్ని వృధా చేయకుండా ఇంటర్, డిగ్రీ పూర్తి చేశాడు. తెలివికలవాడు కావడంతో వెంటనే ప్రభుత్వ ఉద్యోగం కూడా దొరికింది.

ఇన్నాళ్ళ తమ శ్రమ వృధా కాలేదని, తమ జీవితాలు ఇక వెలుగును చూస్తాయని మురిసి కనబడ్డ వాళ్ళందరికీ కొడుకు ఉద్యోగ విషయం చెప్పాడు కృత్తివాస్ తండ్రి. అందుకుగాను తను తన సొంత పొలానికే కౌలుదారుగా మారిన విషయాన్ని మరచిపోయాడు.

నేను కృత్తివాస్‌కు ఉద్యోగమొచ్చిన ఊళ్ళోనే వ్యాపారం ప్రారంభించాను. దాంతో మా స్నేహం ఎలాంటి ఆటంకమూ లేకుండా సాగిపోతోంది. ప్రతిరోజూ సాయం సమయంలో తప్పక నన్ను కలుసుకునే కృత్తివాస్ క్రమంగా రావడం తగ్గించసాగాడు.

పాలు తాగిన రొమ్మునే గుద్దాడు అన్న సామెత అనుభవంలోకి వచ్చిందేమో అన్నట్లుగా ఉంది వాడి తల్లి. తన కోసం దాచుకున్న తాయిలాన్ని ఎవరైనా ఎత్తుకుపోతే బిక్కమొగమేసే పిల్లలా చూస్తోంది వాడి చెల్లి.

వాడి పెళ్ళి విషయం ఎవరో చెబితే తెలిసొచ్చి "ఏమిరా ఇలా చేశావు?" అని అడిగితే ఏం మాట్లాడలేదట కృత్తివాస్.

"కులాంతర వివాహం కూడా చేసుకున్నావు. ఇక నీ చెల్లెలికి పెళ్ళెలా అవుతుంది? నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్న మా పరిస్థితి ఏంటి?" అని అడిగితే మాత్రం "చెల్లెలి పెళ్ళి చేసే బాధ్యత నాది" అని అన్నాడట.

"ఇప్పుడు చేశావుగా! అది చాల్లే నాయనా!" అని కోపంగా వచ్చేశారట. ఇంత గొడవ జరుగుతుంటే కనీసం పలకరించనైనా పలకరించకుండా తనకేం సంబంధం లేనట్లుగా కూర్చుందట వాడి భార్య.

వాళ్ళకేవో కాస్త అనునయపు మాటలు చెప్పి, రెండు రోజులు వాళ్ళను అంటిపెట్టుకునుండి క్రమంగా వాళ్ళ ఆలోచనను భవిష్యత్‌పైకి మళ్ళేలా చేశాను. "ఏముందీ! భవిష్యత్తంతా అంధకార బంధురం. ఉద్యోగం వస్తే వృద్ధాప్యంలో పోషిస్తాడని ఉన్న పొలం కాస్తా అమ్మి కౌలుకు తీసుకొని కొడుకును చదివించారు'. వ్యవసాయం చేయడానికి ఒంట్లో ఓపిక లేదు. అన్నిటికన్నా భయంకరంగా ఎదురుగా పెళ్ళి కావలసిన కూతురు."

వారం రోజుల తర్వాత స్థిమిత పడి ఆలోచించుకునే సరికి తొలిరోజు నాటి కోపం తగ్గిపోయింది. "ఏం చెయ్యమంటావు బాబూ!" అని నన్నే దీనంగా అడిగాడు ఆయన.

"చూడండి. మీ వాడు చేసింది మీకు చాలా బాధ కలిగించే పనే. కానీ ఇప్పుడు దాన్ని గురించి వాడితో తగవులాడి వెళ్ళిపోయి పల్లెలో మీ అంతట మీరు బ్రతకగలిగే అవకాశమూ, శక్తీ లేవు."

"అయినా దేశకాలమాన పరిస్థితులను బట్టి మనమూ మారుతుండాలి. ఇప్పుడు కులాంతర వివాహాలేం తప్పుకాదు. వాడు వేరే కులం అమ్మాయిని పెళ్ళి చేసుకున్నంత మాత్రాన చెల్లెలిని ఎవరూ చేసుకోకపోరు. వాడెలాగూ చెల్లెలి బాధ్యత తనదే అన్నాడు కాబట్టి మీరెళ్ళి వాడిదగ్గరే ఉండిపొండి. మీరు కాదని పౌరుషానికి పోయి ఊరెళ్ళిపోతే.. తప్పు మీ మీద తోసేసి వాడు చేతులు దులుపుకుంటాడు" అన్నాను నేను.

"నిజమే నీవు చెప్పింది సబబే. కానీ మొన్న వాడితో తగవులాడి వచ్చి మళ్ళీ ఇప్పుడు వాడి దగ్గరకు నాకై నేను వెళ్ళాలంటే ముఖం చెల్లటం లేదు" అన్నాడు ఆయన.

"సరే, ఒక పని చేద్దాం. ముందుగా నేను వాణ్ణి కలిసి, మీ విషయం కదిలిస్తాను. నాకు తెలిసినంతవరకూ వాడు తప్పక తనే వచ్చి మిమ్మల్ని తనింటికి తీసుకెళతాడు" చెప్పాను నేను.

చెప్పినట్లుగానే వెళ్ళి కృత్తివాస్‌ను వాడి ఆఫీస్‌లో కలిశాను. ఆ పెళ్ళి చేసుకొని తన తల్లిదండ్రులను బాధ పెట్టినందుకు చాలా బాధపడ్డాడు. అయితే ఆ అమ్మాయి ఎంతో మంచిదని, ప్రేమించి మాట ఇచ్చిన తర్వాత వెనకడుగు వెయ్యలేక పెళ్ళి చేసుకున్నానని చెప్పాడు వాడు.

అయిందేదో అయిపోయింది. ప్రథమావేశంలో అరచినా వాడి తల్లిదండ్రులు ప్రస్తుతం ఆ విషయాన్ని గురించి పట్టుదల మాని, వాడి దగ్గరే ఉండడానికి సుముఖంగా ఉన్నారని చెప్పాను నేను.

ఎంతో అపరాధ భావనతో కృంగి పోతున్న కృత్తివాస్ ముఖంలో ఎంతో ఆనందం, 'నిజమా!' అంటూ అప్పటికప్పుడు ఆఫీస్‌లో పర్మిషన్ తీసుకొని బజారుకు వెళ్ళి అమ్మానాన్న, చెల్లెలికి గుడ్డలు కొని మా ఇంటికి వచ్చాడు.

వస్తాడో! రాడో! తమకు దక్కకుండా పోతాడో అనుకున్న వాడు రావడంతో వికసించిన ముఖాలతో ఎదురొచ్చారు వాడి తల్లి, చెల్లి. 'అన్నా!' అంటూ కన్నీళ్ళు పెట్టుకున్న చెల్లెలి కళ్ళు తుడిచి ఆప్యాయంగా పలకరించాడు.

కొడుకు కళ్ళల్లో నీళ్ళు చూడగానే అన్ని రోజులుగా కొడుకుపై మంచులా కొండలా పేరుకున్న కోపం, ఇప్పుడు ప్రదర్శిస్తున్న బింకం కరిగి కళ్ళ నుండి నీరుగా కారసాగాయి తండ్రికి. రెండు చేతులతో కొడుకును లేపి గుండెలకు హత్తుకున్నాడు.

శాపవశాత్తు భార్యను మరచి, తిరిగి ఎంతోకాలానికి గుర్తువచ్చి కొడుకైన భరతుడిని దుష్యంతుడు కలుసుకొని గాఢంగా తనివితీరా కౌగిలించుకున్నాడట. బహుశా ఆ దృశ్యం ఇలాగే ఉండి ఉంటుందేమో! అంతటి నయనానందకర దృశ్యానికి కారకుడిని, ప్రేక్షకుడిని అయినందుకు నా జన్మ ధన్యమయినట్లు అనిపించింది.

అయితే అది కేవలం భ్రమ కాదని త్వరలోనే తేలిపోయింది. ఓ రోజు మా ఇంటికొచ్చారు కృతివాస్ అమ్మానాన్న. తను భార్యా కూతుళ్ళతో పల్లెకు పోతున్నానని చెప్పాడు ఆయన. 'ఏమి? ఎందుకు?' అని అడిగితే పట్టణ వాతావరణం సరిపోలేదని, అందుకే కొడుకు పంపే డబ్బుతో తమ ఊరిలోనే ఉండాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు ఆయన. ఆయన చెప్పిన దాంట్లో వద్దని ఆపే అవసరమేమీ లేకపోవడంతో సరేనని ఊరుకున్నాను నేను.

వాళ్ళు వెళ్ళిం తర్వాత చెప్పింది నా భార్య. కృతివాస్ భార్య వాళ్ళతో సరిగా ప్రవర్తించడం లేదట. వాళ్ళ పొడే గిట్టనట్లుగా దారిపోయే దరిద్రం అంటుకున్నట్లుగా ఉంటోందట. అటు భార్యను మార్చలేక, ఇటుకన్న వారిని నొప్పించలేక కృత్తివాస్ తల్లిదండ్రులను ఇలా తిరిగి స్వంత ఊర్లో ఉండేలా ఒప్పించాడట. ఇవన్నీ కృతివాస్ తల్లిమాటల ద్వారా తనకు తెలిశాయట.

నాకు తెలిసినంత వరకూ కృత్తివాస్ తల్లిదండ్రులు కఠినంగా మాట్లాడటం కూడా రానివాళ్ళు. తమకు చెప్పకుండా కొడుకు పెళ్ళి చేసుకున్నాడని తెలిసినపుడు కూడా తమలో తాము కుమిలిపోయారే గాని చాలా మందిలా శాపనార్థాలు పెట్టలేదు కొడుకూ కోడలిని. వాళ్ళు జీర్ణించుకోలేని సంఘటన హఠాత్తుగా ఎదురు కావడంతో బాధపడడమే కాని తర్వాత కొడుకుతో అతడి ఇంటికి వెళ్ళేసరికే ఆ విషయాన్ని వదిలేసి ఆ అమ్మాయిని తమ కోడలిగా మనస్ఫూర్తిగా స్వీకరించారు. అలాంటి వాళ్ళు ఉండలేకపోయారు అంటే కచ్చితంగా అందుకు బాధ్యత కృత్తివాస్ భార్యదే అయి ఉంటుందని మేమనుకున్నాం.

ఈ వయసులో ఎక్కడో ఒకచోట వాళ్ళు మనశ్శాంతిగా ఉంటే చాలు అనుకున్నాం. ఆ తర్వాత కృత్తివాస్ కనిపించినపుడు తన తల్లిదండ్రులు ఈ వాతావరణానికి అలవాటు పడలేకపోవడంతో తనే వాళ్ళ ఆరోగ్య దృష్ట్యా ఊరిలో ఉంచి, డబ్బు పంపేలా ఏర్పాటు చేశానన్నాడు. చెల్లెలికి సంబంధాలు కూడా చూస్తున్నానని చెప్పాడు.

బాధ్యతగా ఆలోచిస్తున్నందుకు అభినందించి

బాపురే బాపు

ఈ మధ్యే విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్ వాళ్లు బాపు కార్టూన్లు అనే రెండు సంపుటాలని ప్రచురించారు. దానిలో బాపుగారి గురించి ముందుమాటగా రమణగారు ఇలా చమత్కరించారు.

"వత్సా! వరంకోరుకో.." "ఎందుకూ?" "బి.ఎల్ చదివిలాయరు వెయ్యావుగదా" "అయితే?" "గొప్పలాయరువై కోట్లు గడిస్తావా - గొప్ప జడ్జీవై కీర్తి గడిస్తావా - వరం కోరుకో" "నాప్రాక్టీసు అదికాదు" "మరి లా యెందుకు చదివినట్టు?"

"తండ్రి ఆజ్ఞ తలదాలిచి" "ప్రాక్టీసు పెట్టకపోతే తండ్రి ఆజ్ఞ తప్పినట్టు కదా?" "తండ్రి ఆజ్ఞ లాయరు చదవడం వరకే - ప్రాక్టీసుకు అది వర్తించదు" "ఇంతకీ ఏం ప్రాక్టీసు చేస్తావు?" 'ఇదీ' అని అట్ట మీద వేసిన సరస్వతి బొమ్మను చూపించాడు బాపు. చదువుల తల్లి సంతోషించింది." అరె - నాతో మాట్లాడుతూనే నా బొమ్మ గీశావే" "నాతో మాట్లాడుతూనే నువ్వు వీణ వాయిస్తున్నావు కదా'' "చమత్కారివే - సరేకాని చిత్రకళ సముద్రంలాంటిది. అందులో ఎన్నో శాఖలు వున్నాయి. ఒక్కొక్కొ శాఖలో సాధన చేసి సాధించడానికి ఒక జీవిత కాలం చాలదు. "నీకే శాఖ కావాలో చెప్పు" "నాకు అన్నీ కావాలి" అదేమిటి- దురాశ- అదిసాధ్యం కాదు ఏదో ఒక్కటి చెప్పు వరమిస్తాను.

"వచ్చినప్పటి నుండి వరమిస్తానని బెదిరిస్తున్నావు -నాకు అసలు వరాలే వద్దు'' "అదేం?" అతిచవగ్గా వచ్చేవీ- శ్రమలేకుండా బేవర్సుగా వచ్చేవీ మంచివి కావని మా నాన్నగారు చెప్పారు. ఏదైనా కష్టపడి సంపాదిస్తేనే రుచి...

బాపుగారికి, సరస్వతీదేవికి మధ్య సంభాషణ రమణగారి ఊహ రచన.

ప్రపంచ వ్యాప్తంగా బాపు కార్టూన్లతోగాని బాపు బొమ్మలతోగాని పరిచయంలేని తెలుగువారుండరనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. సాధారణంగా కళారంగాల్లో ఒకశాఖలో కృషిచేసినవారు అందులోనే జీవితాంతం అందులోనే వుంటారు. బాపుగారు అన్నిశాఖలలో రాణించి తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్నారు.

ఈపుస్తకాల్లో బాపుగారి కార్టూన్లు రాజకీయం, సినిమా, భార్యభర్తలు, వృద్ధులు, డాక్టర్లు, ఆఫీసర్లు, చిన్నపిల్లలు, జంతువులు, ఫ్యాషన్, దేవతలు...వంటి అనేక విషయాలకు సంబంధించినవి ఉండి గిలిగింతలు పెడతాయి. ఆలోచింపజేస్తాయి. రెండు పుస్తకాలలో కలిసి వేయికి పైగా కార్టూన్లు కడుపుబ్బ నవ్విస్తాయి. విషయం మీద పట్టు ఉంటే ఆ కార్టూన్ బాగా పండుతుంది. బాపుగారికి రాజకీయాలపై, పురాణాలపై, సమస్యలపై... ఒకటనికాకుండా ప్రతి విషయంమీదా అవగాహన ఉండటంతో ఆయన కార్టూన్లు మనస్సును సుత్తిమెత్తగా తాకి కితకితలు పెట్టేవిగా ఉన్నాయి.

నాకు బొమ్మలు వెయ్యడం రాదు. అవకాశాలు లేక ఆర్ట్ స్కూలుకెళ్లి శిక్షణ పొందలేదు అని బాపు ఇప్పటికీ అంటుంటారు.



బాపు కార్టూన్లు సంపుటి -1, 2
వెల : 130/-, ప్రతులకు : విశాలాంధ్రబుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

ఒకరి మీద కార్టూన్లు, జోకులు వెయ్యడం తేలికయిన పనే అది అందరూ చేస్తారు. తనమీద, తను వేసిన బొమ్మలమీద క్రూరాతిక్రూరంగా, కఠినాతికఠినంగా జోకులు వేసుకుని తన లోపాలను బయటికి చెప్పి హాయిగా నవ్వుకున్న వ్యక్తి ఒక్క బాపుగారే. 2002లో పబ్లిక్‌గార్డెన్‌లో కార్టూన్ ఎగ్జిబిషన్ జరిగింది. దాని ప్రారంభోత్సవం బాపుగారే చేసారు. వివిధ కార్టూనిస్టులతో పరిచయ కార్యక్రమంలో ఒకతను బాపుగారూ మీరు రోజుకు ఎన్నిగంటలు కష్టపడతారు అని అడగ్గా, నేను కష్టపడను. పని చేస్తానని చెప్పి అందర్నీ ఆశ్చర్యపరిచారు చప్పట్లతో ఆప్రాంతం మారుమ్రోగింది.

ఈపుస్తకాలలో మొత్తంగా బొమ్మను చూస్తేనే నవ్వు వచ్చే కార్టూన్లే ఎక్కువ. వీటిలో బుడుగు కార్టూన్లు కూడా ఉన్నాయి.

ఈ తలనూనె వాడితే మీ వయస్సు పదేళ్లు తగ్గుతుందని ఓ యువకుడు వృద్ధుడ్ని ఊరిస్తే, తనపెన్షన్‌కు సమస్య వస్తుందేమోనని వృద్ధుడు కంగారు పడతాడు. మళ్లీవస్తా పిన్నిగారూ! వారికి ఆకలేస్తున్నట్టుంది పాపం అంటూ తనను భుజాలమీద మోసుకెళుతున్న భర్తనుద్దేశించి చెబుతుంది ఒక ఇల్లాలు. గొప్ప ఏకపాత్రాభినయం. ప్రేక్షకుడూ ఒకడే ఉంటాడు. నువ్వు బాదడం ఆపితే నేనింకో కీర్తన మొదలెడతానని మృదంగం వాయించే అతనితో సన్నాయి వాయించే వ్యక్తి అంటుంటాడు. బాబాయిగారు ఇవాళ ఆఫీసుకి కొంచెం హడావుడిగా బయలుదేరినట్టున్నారు అని లంగా జాకెట్‌తో బస్సెక్కినతన్ని ఉద్దేశించి ఒకతను అంటాడు. ఇలా ఎన్నో కార్టూన్లు సుతిమెత్తగా మనస్సును తాకి గిలిగింతలు పెడతాయి. భాష, విషయం మీద పట్టు ఉండటంతో బాపు కార్టూన్లు బాగా పండాయి. నిజంగా "బాపురే బాపు " "బాపుకు సాటి బాపు" అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. బాపుగారి 70వ జన్మదినం (15 డిసెంబర్, 2002) సందర్భంగా విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ బాపుగారి కార్టూన్లను రెండు సంపుటాలుగా ప్రచురించింది. ఒక్కోపుస్తకం వెల రు. 130

- జె.వెంకటేష్

స్వీకారం



కీ.శే. భావరాజు వెంకట కృష్ణారావుగారు రమారమి 80 సంవత్సరాలకు పూర్వం రచించిన ప్రాచీనాంధ్ర నౌకా జీవనము అనే ఈ గ్రంథం అమూల్యమైనది. అప్పటికి లభించిన ఆధార గ్రంథాలను పరిశీలించి, విషయ సేకరణ చేసి, రచించిన ఈ గ్రంథం ద్వారా దేశ విదేశాలతో వ్యాపార సంబంధాలకు, దేశ ఆర్థిక పరిపుష్టికి, దేశీయ పారిశ్రామిక, వ్యవసాయికోత్పత్తులకు, భారతీయ సంస్కృతీ విస్తరణకు, హైందవ బౌద్ధమతముల వ్యాప్తికి ఆంధ్రుల నౌకాయానం ఎంతగా దోహదపడిందో తేటతెల్లమవుతుంది. చరిత్ర పరిశోధకులకు ఇది ఒక పవిత్ర గ్రంథం వంటిది.

ప్రాచీనాంధ్ర నౌకాజీవనము
రచన : భావరాజు వేంకట కృష్ణరావు
వెల : రు. 75/-; ప్రతులకు : ప్రాచీ పబ్లికేషన్స్, 3-3-859/1, 2వ అంతస్తు, ఆర్యసమాజ్ లైన్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్ - 500 027.

అప్పజెప్పించుకోమని లక్ష్మి వెళ్లినా.. కాసేపు ఆగమని... మిగిలిన పిల్లల్ని పిలుస్తున్నారు. చివరిలో శివకృష్ణను కూడా పిలిచి పాఠాలు ఒప్పజెప్పించేసుకున్నారు. శివకృష్ణ తన పుస్తకాలన్నీ సర్దుకుని అక్కకోసం ఎదురుచూస్తున్నాడు.. ఈ లోపు మాష్టారు 'ఏమోయ్ నీకు స్కూల్‌కు టైమైపోతుంది కానీ.. వెళ్లు.. మీ అక్క స్కూలుకు వెళ్లక్కర్లేదు.. పైగా పగలే కదా.. "

'ఏమిటన్నట్లు కళ్లతోనే అక్కకు సైగచేశాడు శివకృష్ణ'

'ఫర్వాలేదులే వెళ్లు' అన్నట్లు సైగచేసింది...

వాడు వెళ్లగానే మాష్టారు లక్ష్మి దగ్గరకు కుర్చీ లాక్కొంటూ 'నిన్న చదవమన్నవన్నీ చదువుకొచ్చావా..?' అంటూ కుర్చీలో కూర్చున్నాడు.

'చదివానంటూ' తలాడించింది లక్ష్మి...

అప్పచెప్పమంటూ పుస్తకాలు తీసుకొని ప్రశ్నలు వేశాడు.. గబాగబా.. అడిగిన వాటికల్లా సమాధానాలు చెప్పేసింది.. 'వెరీగుడ్' అంటూ రామచంద్రయ్య ఆమె లేత బుగ్గను నిమిరాడు.

ఇవేమీ పట్టించుకోని లక్ష్మి.. అన్నీ అప్పజెప్పేసాగా అనుకొని.. వెళ్లిపోయేందుకు పుస్తకాలన్నీ సర్దుకుంటోంది.

"లక్ష్మీ ఏమిటీ అంత తొందర.. ఈ మాష్టారు ఒక్కడే పనులు చేసుకోలేక అవస్థలుపడుతున్నాడు.. సాయం చేద్దామన్న ధ్యాస ఏమైనా వుందా..?" అన్న మాష్టారి మాటలకు తలెత్తి పైకి చూస్తూనే... "మా అమ్మ చాలా బాగా కూరలు చేస్తుంది మాష్టారూ... మీక్కూడా కాస్త తెచ్చిపెట్టమంటారా.." అమాయకంగా అడిగింది లక్ష్మి..

"అవునా.. కొంచెం అంట్లు తోమి పెట్టు లక్ష్మీ.. ఈరోజు రత్తాలు ఇంతవరకు రాలేదు.." అన్న మాష్టారి మాట పూర్తికాకముందే.. గబాగబా అంట్లు తోమేందుకు ఓణీ కొంగు దోపుకుని సిద్ధమయింది.

"నువ్వు అన్నింట్లో చాలా స్పీడనుకుంటా.." అంటూనే ఆమె అంట్లు తోముతున్నంత సేపు వెకిలి చూపులు చూస్తూ.. కూర్చున్నాడు..

ఇదేమీ గ్రహించని లక్ష్మి.. తను ఎంత తొందరగా పని పూర్తిచేసుకొని ఇంటికి వెళదామా అని వుంది.. అంట్లు తోమేసి చేతులు తుడుచుకుంటూ వస్తున్న లక్ష్మిని చూస్తూనే.. రామచంద్రయ్య ఒక్కసారి.. "అబ్బా.. కంట్లో ఏదో పడినట్లుందే.." అంటూ కళ్లు నులుముకుంటూ వున్నాడు.. లక్ష్మికి ఏంచేయాలో అర్థంకాక అలాగే నుంచుండిపోయింది..

"అలా నుంచుండిపోయావేంటి..? కాస్త కంట్లో వూదు లక్ష్మీ..." అన్నాడు రామచంద్రయ్య..

అలాగే.. అంటూ.. కంట్లో ఊదేందుకు ఉద్రిక్తురాలైన లక్ష్మిని నెమ్మదిగా కళ్లల్లోకే చూస్తూ ఉండమని.. హిప్నటైజ్ చేయడం ప్రారంభించాడు..

అది మొదలు.. కొన్నిరోజులు గడిచాయి.. లక్ష్మిలో ఏదో మార్పు కనిపిస్తోంది.. ఎంతో చలాకీగా వుండే అమ్మాయి.. ఒక్కసారిగా కాళ్లకు సంకెళ్లు వేసినట్లు అయిపోయింది...

ఎప్పుడూలాగానే.. ఉదయం ప్రయివేటు అయిపోగానే శివకృష్ణ ఇంటికి తిరిగి వచ్చాడు.. వాళ్ల ఇంట్లో అక్కలిద్దర్నీ చూడగానే వాడికి ఎక్కడలేని సంతోషం వేసింది.. "అక్క ఏదిరా...?" అన్న వారి ప్రశ్న పూర్తికాకముందే.. రివ్వున వెనుదిరిగాడు శివకృష్ణ

"అక్కా.. లక్ష్మక్కా... విజయక్కా.. మాధవక్క వాళ్లు ఊరునుండి వచ్చారే.." అంటూ స్పీడుగా లోపలకు దూసుకు వచ్చినవాడు.. అక్కడ దృశ్యం చూడగానే.. అలాగే నిలబడిపోయాడు.. 'మాష్టారు అక్కను దగ్గరకు తీసుకొని ముద్దు పెట్టుకుంటున్నారు:. అక్క ఏమాత్రం వ్యతిరేకించటం లేదు.. ఆమె మెడలో మంగళసూత్రాలు వేలాడుతున్నాయి.. ఇవన్నీ చూసిన శివకృష్ణకు.. ఆందోళన.. కోపం.. ఒక్కసారిగా ముంచుకొచ్చేశాయి.. అయినా వెంటనే తేరుకొని... అక్క చేయి పట్టుకొని అదేపనిగా ఇంటివైపుకు లాక్కెళ్లిపోయాడు.. వీధుల్లోని వాళ్లంతా లక్ష్మి వైపు నోళ్లు నొక్కుకుంటూ చూస్తున్నారు.. ఇంటికి రాగానే.. వాళ్ల అక్కలు ఒక్కసారిగా నిశ్చేష్టులయ్యారు.. వెంటనే తేరుకొని అమ్మ చూస్తే కంగారుపడుతుందని మెడలో మంగళసూత్రం తీసి దాచేశారు..

"అమ్మా మేమూ.. లక్ష్మి.. తమ్ముడు.. అలా తోటలవైపుకు వెళ్లి వస్తాం.." అంటూ వెళ్లిపోయారు..

"పిల్లలంతా కలుసుకొని చాలా రోజులైంది.."అని నవ్వుకుంది సామ్రాజ్యం.

"ఏమయ్యా పంతులూ ఏం పోయేకాలం వచ్చింది నీకు.. నా బిడ్డకిట్ట అన్యాయం చేశావు..?" అని అడిగాడు..
"అన్యాయం ఏముంది.. మేమిద్దరం ఇష్టపడ్డాం.. పెళ్లి చేసుకున్నాం" అంటూ తొణక్కుండా చెప్పాడు రామచంద్రయ్య..
"పేరు పెట్టుకోంగానే సరికాదయ్యా.. అట్టా నిలబడాల... అయినా నీ వయస్సెంత.. నా బిడ్డ వయస్సెంత.. చిన్నపిల్ల గొంతు కోసావు గదయ్యా.." అన్నాడు కోటేశ్వరరావు..

ఈలోపు ఆఘమేఘాలమీద వచ్చినట్లే వచ్చేశాడు కోటేశ్వరరావు.. 'సామ్రాజ్యం.. ఏదే లక్ష్మి... 'అని అడిగాడు..

"పిల్లంతా అలా తోటలవైపు వెళ్లారు..." అని చెపుతుండగానే.. అదే స్పీడులో వెళ్లిపోయాడు..

వెళ్లడం వెళ్లడం.. రామచంద్రయ్య దగ్గరకు వెళ్లాడు..

"ఏమయ్యా పంతులూ ఏం పోయేకాలం వచ్చింది నీకు.. నా బిడ్డకిట్ట అన్యాయం చేశావు..?" అని అడిగాడు..

"అన్యాయం ఏముంది.. మేమిద్దరం ఇష్టపడ్డాం.. పెళ్లి చేసుకున్నాం" అంటూ తొణక్కుండా చెప్పాడు రామచంద్రయ్య..

"పేరు పెట్టుకోంగానే సరికాదయ్యా.. అట్టా నిలబడాల... అయినా నీ వయస్సెంత.. నా బిడ్డ వయస్సెంత.. చిన్నపిల్ల గొంతు కోసావుగదయ్యా.." అన్నాడు కోటేశ్వరరావు..

కోటేశ్వరరావు కోపాన్ని చూసి కొంచెం లోపల భయపడుతున్నా.. డబ్బు.. చట్టం... తనవైపే అన్న ధీమాతో మాటలు పెగులుతున్నాయి.. "అయినా నన్ను అట్ట ఆడిపోసుకోవడం దేనికి.. నీకు ఎన్నిసార్లు చెప్పాలి.. నా మాట అబద్ధమైతే నీ బిడ్డను అడు" అన్నాడు రామచంద్రయ్య..

"దానికేం తెలుసయ్యా.. పసిది.. నీకిదేం పోయేకాలమయ్యా బాబూ.. కాటికి కాలుజాపినోడివి.. .." అంటూ బూతులు తిట్టేశాడు కోటేశ్వరరావు..

"నువ్వు అంటే పడడానికి నేనేం చాతకాకలేను.. అయినా ఏం చేసుకుంటావో చేసుకో పో..." అంటూ తలుపులు ధబేలున వేసుకొని లోపలికి వెళ్లిపోయాడు రామచంద్రయ్య..

* * *

అది మొదలు ఐదేళ్లు కోర్టుల చుట్టూ తిరిగాడు.. ఈలోపు రామచంద్రయ్య వయస్సు డెబ్బై దాటాయి.. అయినా అతనిలో మార్పు రాలేదు.. ఇరుగూ పొరుగూ శుభకార్యాలకు కోటేశ్వరరావు కుటుంబాన్ని పిలవడమే మానుకున్నారు.. కొంతకాలం గడిచింది.. లక్ష్మిని చేసుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు.. తర్వాత అమ్మాయి ఝాన్సీకి వివాహం జరిగిపోయింది. కోటేశ్వరరావు పూర్తిగా దివాళా తీశాడు.. రెండోవాడి చదువుకు ఫీజు కట్టేందుకు కూడా డబ్బులు లేక చదువు మాన్పించేశాడు.. మగపిల్లలు కూడా.. విసుక్కోటం మొదలుపెట్టారు.. చెల్లెల్ని మాష్టారు హిప్నటైజ్ చేయటంవల్ల మోసపోయిందన్న ఆలోచన లేకుండా.. ఆమెదే తప్పు అన్నట్లు.. తమ భవిష్యత్తుకు ఆమె పెద్ద అడ్డు అన్నట్లు ఆలోచిస్తూ.. సూటీపోటీ మాటలు అనటం మొదలుపెట్టారు.. ఎక్కడ శుభకార్యాలు జరిగినా.. సినిమాలకెళ్ళినా.. లక్ష్మిని ఇంట్లోనే వుంచి మిగిలినవారంతా వెళ్లేవారు.. ఈ పంజరంలోంచి బయటపడాలని లక్ష్మి ఎన్నోవిధాలుగా ఆలోచించింది.. ఆమెకు సరైన ఆధరువు చూపినవారు లేకపోయారు.. ఇంటా బయటా తన జీవితం నగుబాటవుతుందని ఎంతో కుమిలిపోయింది.. దీనికి ఒక్కటే పరిష్కారమనుకుంది..

ఆరోజు తన బట్టలు సర్దుకుని పెట్టుకుని ఇంటి వెనుక వున్న తల్లికి తన స్నేహితురాలు జాహ్నవి వద్దకు వెళుతున్నానని చెప్పి.. రామచంద్రయ్య వద్దకు వెళ్లిపోయింది.. డబ్బు.. మదంతో కోర్టులో గెలిచిన రామచంద్రయ్య.. లక్ష్మి రాకను విజయంగా భావించాడు..

ఏది ఏమైనా.. చట్టాల్లో వున్న లొసుగులు.. న్యాయమూర్తుల్లో లోపిస్తున్న నిజాయితీ ఇలాంటి పువ్వుల్లాంటి జీవితాలను మొగ్గగానే చిదిమేస్తున్నాయి. తల్లిదండ్రులమైన మనం ఇటువంటి సంఘటనలను దృష్టిలో పెట్టుకొనైనా పిల్లలను ఎవరితో ఏవిధంగా మసలుకోవాలో.. ప్రత్యేకంగా ఆడపిల్లలకు... అవతలవారి మాటలు.. చేతలు అసభ్యకరంగా అనిపించినప్పుడు... ఒంటరిగా ఉంచవలసినప్పుడు.. జాగ్రత్తగా వుండాలని.. ఆ విషయాలను వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పాలి సుమా.. నేటి మీడియా.. విచ్చలవిడి సంస్కృతి... ఇటువంటి వాటికి మరింత అవకాశం ఇస్తున్నాయి. మన పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండకపోతే ఇలాంటి సంఘటనలను ఎదుర్కోవాల్సి వుంటుంది. ముందే మేల్కోవటం ఎంతైనా అవసరం. (ఇందులోని పేర్లన్నీ మార్చబడ్డాయి..) ◆

ఇజం

కొండబాబు



కృష్ణా మహోత్సవ్ వేడుక జరుగుతోంది నగరంలో. ఏటా జరిగే ఆ ఉత్సవానికి ఈ ఏడాది ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనం వచ్చారు.

ఇసుక తిన్నెలపై కళా సాంస్కృతిక వేదిక. ఆ రోజు ఒక ముఖ్యమైన మంత్రిగారి ప్రసంగం... తర్వాత కళా ప్రదర్శనలు.

మంత్రిగారి ప్రసంగం మొదలైంది. "రాష్ట్రాన్ని టూరిస్ట్ కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో ప్రధానమైన టూరిస్టు కేంద్రాల్లో ఈ ప్రాంతం ఒకటి. అందుకే దీనిని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నాం. ఇందుకోసం ఎన్ని నిధులైనా కేటాయిస్తాం.. అందుకే భవానీ ద్వీపాన్ని ప్రైవేటు వారికిస్తున్నది. ఈ రోజు ఏ దేశమైనా టూరిజం ద్వారానే అభివృద్ధి చెందుతోంది. ఈ రోజు 'ఇజా'లకు కాలం చెల్లింది. టూరిజమే మిగిలి ఉంది. సిద్ధాంతాలు లేవు. ఉన్నదంతా విహార కేంద్రాలే... కాబట్టి ఇజాల గురించి మాట్లాడే వారికి టూరిజంతోనే సమాధానం చెప్పాలి..." ఇలా సాగిపోతోంది ప్రసంగం.

* * *

– ఉపోద్ఘాతం కోసం పేర్కొన్న ప్రసంగమిది. గడిచిన మూడునాలుగేళ్ళలో కచ్చితంగా ఇదే తరహా ప్రసంగాలు., మాటలు కోకొల్లలు. ఇందులో మనం చర్చించుకోవాల్సినది "ఇజాలు లేవు.. ఉన్నదంతా టూరిజమే" అనే మాట గురించే. ఈ మాటను పాలక వర్గాలు, పాలకులు ఇటీవల పదే పదే వల్లె వేస్తున్నారు. ఇజాలేమిటి? టూరిజం వాటికి ప్రత్యామ్నాయం గావడమేమిటి? అనేది ప్రశ్న. అందుకే చర్చ.

ఏ విషయంలోనైనా ఇజం.. ఇంటే సిద్ధాంతం తనదైన పాత్రను పోషిస్తుంది. అంటే ఏ సమాజంలోనైనా దాని నడవడికను 'ఇలా ఉండాలి' అని చెప్పే మార్గమే సిద్ధాంతం. తత్వం..., ఆర్థికం, రాజకీయం.., సామాజికం.., కుటుంబం.. ఇలా అన్ని అంశాలకూ అది తనదైన మార్గాన్నీ, నడవడికనూ ఇస్తుంది. అలా ఇచ్చేదే సంపూర్ణ సిద్ధాంతం.

భూస్వామ్య సమాజంలోనైనా, పెట్టుబడిదారీ సమాజంలోనైనా.., సోషలిస్టు సమాజంలోనైనా.. ఆయా వ్యవస్థలను నడిపించేది వాటి సిద్ధాంతాలే. అంటే ఆయా వ్యవస్థల్లో పాలక వర్గ ప్రయోజనాలను కాపాడే భావజాలాలు సిద్ధాంతీకరించబడతాయి. అప్పటికే ఆయా సిద్ధాంతాలు ఏర్పడటమో, స్థిరపడటమో జరగడం వల్ల ఆయా సిద్ధాంతాల ప్రకారం సామాజిక నడక ఉంటుంది.

ప్రస్తుతం పెట్టుబడిదారీ సమాజంలో మంత్రిగారు "సిద్ధాంతాలు లేవు.. వద్దు" అంటున్నారంటే... దాని అర్థం ఇప్పుడున్న వ్యవస్థ అయిన 'క్యాపిటలిజం' సిద్ధాంతాన్ని వద్దనడం కాదు. అది తమకు ప్రయోజనాన్నిచ్చేది కాబట్టి, నడుస్తోంది కాబట్టి, దీనికంటే మెరుగైన వర్గరహిత సామాజిక సిద్ధాంతాల గురించి మాట్లాడ వద్దని చెప్పడం. ప్రజలకు తెలియనివ్వకుండా చేయడం

ఒక రాజుగారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మన 'దేశం' ఖజానా నిండుగా ఉండాలి అందుకోసం కష్టపడండి. ఆకలి గురించి మాట్లాడకండి" అని చెప్పడం లాంటిదిది. 'నా సిద్ధాంతమే అమలు చేయండి. మీ సిద్ధాంతం గురించి మాట్లాడకండి' అని చెప్పడమన్నమాట.

మరి పాలకుల డొంక తిరుగుడు ఎందుకంటే.. ప్రస్తుత వ్యవస్థలో ఆ వ్యవస్థను బలపరచుకుంటే చాలు దాని సిద్ధాంతాన్ని బలంగా అమలు జరుపుకుంటున్నట్లే. వేరేగా ప్రత్యేకంగా తమ సిద్ధాంతం గురించి మాట్లాడనవసరం లేదు.

మరి లేవంటున్నది ఏ సిద్ధాంతాల గురించి? ప్రజల బాగే ప్రాథమిక లక్ష్యంగా గలిగి ఉంటే సోషలిజం.. కమ్యూనిజం సిద్ధాంతాల గురించి వాటి గురించి ప్రచారమయితే ప్రస్తుతం తమకు, తమ వర్గానికి ప్రయోజనకరంగా ఉన్న తమ సిద్ధాంతం, వ్యవస్థ కూలిపోతాయన్న భయం కొద్దీ. అంటే ఏ సిద్ధాంతాలూ లేవనడమంటే ఇప్పుడున్న (పాలకవర్గంగా) సిద్ధాంతాన్ని మాత్రమే ఉంచాలనుకోవడం.

అసలు ఏ సిద్ధాంతాలూ లేవనడమూ ఒక సిద్ధాంతమే. ప్రస్తుత వ్యవస్థను కాపాడే 'గోడమీది పిల్లి సిద్ధాంతం ఇది.. అవకాశవాద సిద్ధాంతం ఇది' అని పలువురు మేధావులు చేసిన వ్యాఖ్యానం ఈ సందర్భంగా గమనార్హం.

అన్నింటి కంటే ముఖ్యమైన విషయం ఒకటుంది. మానవ నాగరిక నడవడికకు మార్గం చూపే 'ఇజం', అవీ ఇవీ చూడటమైన 'టూరిజం' ఒకటి ఎలా అవుతాయి? ఇజాలకు టూరిజం ప్రత్యామ్నాయం ఎలా అవుతుంది? ఈ వాదన చేసే పెద్దమనుషులకు 'మోకాలికి, బోడిగుండుకు ముడిపెట్టడమ'నే పలుకుబడి గురించి చెప్పాలి. అప్పుడే అర్థం లేని పలుకుబడులను వారు మానుకుంటారు. ◆

పాఠక స్పందన

కథ బాగుంది

23, ఫిబ్రవరి 2003 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'అమ్మదొరికింది' కథ నిజాయితీకి, ప్రేమకూ మకుటంగా నిలిచేలా ఉన్నది. ఎంతో గొప్పవాళ్ళు అని పేరొందిన వాళ్ళలో ఏదో ఉందని భ్రమించి ప్రేమిస్తాం గానీ ఎంతో తక్కువ స్థాయిలో నిత్య సంఘర్షణల్లో బతికే వాళ్ళలోనూ, దాసులు, హీనులు, దరిద్రులు, సామాన్యుల్లోనూ ఊహించని ఉన్నతమైన భావాలకు, చర్యలకు ఆశ్చర్యపోతుంటాం. మనం తలవంచి నమస్కరించాల్సింది మహోన్నతమైన వ్యక్తిత్వమున్న వ్యక్తులకే గానీ, సమాజంలో అగ్రభాగాన ఉండి ఐశ్వర్యవంతులుగా, పదోన్నతులుగా బతుకుతూ గౌరవం పొందుతున్న సూడో గొప్ప వాళ్ళకు కాదు. నేడు సమాజంలో కన్నపిల్లలచే తిరస్కృతులవుతున్న పెద్ద వాళ్ళకు అందదొరకటం అవసరం. కథలోని ధనంజయ, ముసలి భిక్షగత్తె విధివంచితులు. కానీ వారిద్దరూ మానవతా వాదులూ, నిజాయితీ పరులూ. ఆ విధంగా ఉన్నతులు. మంచి కథ రాసిన రచయిత బి.ఎస్.గారికి అభినందనలు!

– అనిశెట్టి రజిత, కుమార్‌పల్లి, హన్మకొండ.

సందేశాత్మకం 'తెరచిన డైరీ'

ఫిబ్రవరి 16వ తేదీ సంచికలో ప్రచురించిన 'తెరచిన డైరీ' కథ ప్రస్తుత పరిస్థితిని చక్కగా ప్రతిబించింది. సందేశాత్మకంగా ఉంది. అదే సంచికలో ప్రచురించిన కవర్ స్టోరీ చాలా బాగుంది. ఫ్రీసాఫ్ట్‌వేర్ ఉద్యమం గురించి చాలా చక్కగా వివరించారు. సాఫ్ట్‌వేర్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలి. ఫ్రీసాఫ్ట్‌వేర్ ఉద్యమ ఆవిష్కర్త స్టాల్‌మాన్‌కి మనందరం మరింత సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– ఒక పాఠకుడు, హైదరాబాద్; **జె.ఎస్.స్వామి**, మచిలీపట్నం